తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం

మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

97050 43131 | 99484 62690



సంపుటి:02 సంచిక :265 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 08 బుధవారం జనవరి 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur




## సతీసమేతంగా ఆమ్ఆద్మీ పార్టీలోకి

# బీఎస్పీ నేత

**న్యూఢిల్లీ, జనవరి 7 తెలుగు వెలుగు:**

దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడటంతో వివిధ పార్టీల్లో చేరికలు, రాజీనామాలు జోరందుకున్నాయి. తాజాగా ఢిల్లీకి చెందిన బీఎస్పీ నేత మదన్ మోహన్ తన భార్య సుధేశ్వతితో సహా అధికార ఆమ్ ఆద్మీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సమక్షంలో వారు ఆ పార్టీలో చేరారు. సంజయ్ సింగ్ వారికి స్వయంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ దంపతులు సంజయ్ సింగ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చారు. కాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఫిబ్రవరి 5న ఢిల్లీ అంతటా ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. మంగళవారం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రెస్‌మీట్ పెట్టి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు.

## దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ

# బిఆర్ఎస్



● అంతగా డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో తేలాలి ● కెటిఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది ● సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్ ● భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్ ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు

**హైదరాబాద్,జనవరి 7తెలుగు వెలుగు:**

దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచెస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు.

వివరాలు 2లో

## ఆశారాం బాపుకు మధ్యంతర

# బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ, జనవరి 7 తెలుగు వెలుగు:**



ఆధ్యాత్మిక గురువు ఆశారాం బాపుకు సుప్రీంకోర్టు మంగళవారం మధ్యంతర బెయిల్ మంజూరీ చేసింది. ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో మార్చి 31వ తేదీ వరకు ఆయనకు బెయిల్ ఇచ్చారు. మెడికల్ గ్రౌండ్స్ మీద 86 ఏళ్ల ఆశారాం బాపుకు బెయిల్ ఇస్తున్నట్లు కోర్టు తెలిపింది.

వివరాలు 2లో

## ఢిల్లీ ఎన్నికలకు

# మోగిన నగారా




10న నోటిఫికేషన్ విడుదల
17 వరకు నామినేషన్ల స్వీకరణ
20 వరకు నామినేషన్ల ఉపసంహరణ
మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్

**న్యూఢిల్లీ, జనవరి 7 తెలుగు వెలుగు:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

వివరాలు 2లో

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్‌కు

# హైకోర్టు షాక్



ఎసిబి కేసులో క్వాష్ పిటిషన్ కొట్టివేత



విచారణకు ఎసిబికి అనుమతించిన హైకోర్టు

**హైదరాబాద్,జనవరి 7తెలుగు వెలుగు:**

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు.

వివరాలు 2లో

## బిజెపి కార్యాలయంపై దాడిని

# ఖండించిన పిసిసి

ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదన్న మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,జనవరి 7తెలుగు వెలుగు:**



బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిపైన టీపీసీసీ సీరియస్‌గా స్పందించింది. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేపట్టడం అవసరం అయినా, రాజకీయ పార్టీ కార్యాలయంపై దాడికి వెళ్లడం సరైంది కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రియాంక గాంధీపై బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, యూత్ కాంగ్రెస్ ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదని ఆయన అన్నారు. యూత్ నేతలను పిలిచి వారిని మందలించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. బీజేపీ నేతలు కూడా ఇలాంటి దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. బీజేపీ నేతల తీరును తీవ్రంగా ఖండిస్తున్నా అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య సంస్కృతి కాపాడాలని, శాంతి భద్రతల విషయంలో బీజేపీ నేతలు సహకరించాల్సిన అవసరం ఉందని కూడా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో దాడులు పద్ధతి కాదన్నారు.

## తెలుగు మహాసభలు

# పెట్టిందెవరు?

సిఎం పేరు తెలియని వారు యాంకరింగ్ చేస్తారా

మండిపడ్డ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి 7తెలుగు వెలుగు:**



హైదరాబాద్ వేదికగా జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ వేడుకలో చోటుచేసుకున్న చిన్నపాటి తప్పిదం ఇప్పుడు రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓ యాంకర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరును తప్పుగా కిరణ్ కుమార్ రెడ్డి అని పలికారు. దీంతో ఈ వీడియో ఒక్కసారిగా వైరల్ అయ్యింది. తెలుగు మహాసభల్లో పేరు మర్చిపోయిన యాంకర్ మీద భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి పేరు చెప్పకపోవడం వెనుక ఏదో కుట్ర ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఎవడయ్యా ఆ తెలుగు మహాసభలు పెట్టింది.

వివరాలు 2లో

## యూత్ కాంగ్రెస్ దాడి

# దుర్మార్గం

తీరుమార్చుకోకుంటే పరిస్థితులు తీవ్రం

హెచ్చరించిన

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి 7తెలుగు వెలుగు:**



భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్మార్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ.. తీరు మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు.

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రశ్నించడం ప్రజల పక్షం

# సంపాదకీయం

### చైనా జలఖడ్గంపై

# దృష్టి పెట్టాల్సిందే!

చైనా ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూనే ఉంటుంది. పొరుగు దేశాలను గుప్పిట్లో ఉంచుకోవడం, ఎదుగుతున్న దేశాలకు ఎసరు పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. కరోనాతో ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన చైనా తన మనుగడ, పెత్తనం కోసం ఎంతకైనా తెగిస్తుందని రుజువు చేసింది. తాజాగా హెచ్‌ఎంపివి వైరస్ కూడా ఇలాంటిదే. కరోనా సమయంలోనూ తమకు సంబంధం లేదని బుకాయించింది. అలాగే ఇప్పుడీ కొత్త వైరస్‌పైనా ప్రపంచాన్ని బుకాయిస్తోంది. ఎలాంటి ప్రాణాంతకం కాదని చెబుతోంది. చైనా తన మార్కెట్ పరిధిని పెంచుకునే ప్రయత్నంలో ఎలాంటి దురాగతాలకైనా పాల్పడుతుందనడానికి ఇవి నిదర్శనాలు. ఇకపోతే ఇప్పుడు చైనాతో అతిపెద్ద ముప్పు ఏర్పడబోతోంది. భారత్, నేపాల్‌లతో చైనా తన సరిహద్దుల ముక్కోణపు కూడలికి బాగా దగ్గరగా యార్లుంగ్ జాంగ్బో నదిపైన, గంగా ఉపనదిపైన టిబెట్‌లో కొత్త డ్యామ్‌ను నిర్మిస్తున్నదని వార్తలు వచ్చాయి. ఈ వార్త కొన్ని సంవత్సరాలుగా వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైంది. నిజానికి ఈ డ్యామ్ నిర్మాణం జరిగితే భారత్ భద్రతకు తీవ్ర ముప్పు ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అలాంటిదేమీ లేదని తాజాగ ఆచైనా ప్రకటించింది. దీంతో భారత్‌కు ఎలాంటి ఉపద్రవం రాదని న మ్మబలికింది. చైనా ప్రభుత్వం బ్రహ్మపుత్రకు టిబెట్ పేరు అయిన యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతాల్లో ఒక జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆమోదించింది. జల విద్యుత్ ప్రాజెక్టు యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతంలో ఉంటుంది. హిమాలయ ప్రాంతంలో ప్రధాన ఇరుకైన లోయలో డ్యామ్ నిర్మాణం జరుగుతుంది. అక్కడ నది నాటకీయంగా మలుపు తీసుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవహించి, చివరగా బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. ఆ డ్యామ్ చైనాకు నదీ ప్రవాహంపై నియంత్రణాధికారం కల్పిస్తుందని, ప్రాజెక్టు స్థాయి కారణంగా సరిహద్దు ప్రాంతాలను వరదల్లో ముంచెత్తేందుకు అవకాశం ఇస్తూ, సంక్షోభ సమయాల్లో అధిక మొత్తంలో నీటి విడుదలకు వీలు కల్పిస్తుందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, బ్రహ్మపుత్ర నదిపై చైనా భాగంలో డ్యామ్ నిర్మాణాన్ని ఆమోదించాలన్న తన నిర్ణయాన్ని చైనా సమర్థించుకున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌ను టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించాలన్న చైనా యోచనపై భయాందోళనలు అనవసరమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ డిసెంబర్ 27న అన్నారు.మెగా ప్రాజెక్టు దిగువ నదీ పరివాహక దేశాలను ప్రభావితం చేయదని, దశాబ్దాల తరబడి అధ్యయనాల ద్వారా వాటి భద్రత ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సరి చేయడమైందని మావో నింగ్ స్పష్టం చేశారు, 137 బిలియన్ డాలర్ల ప్రాజెక్టును టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దు పొడుగునా పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయ ప్రాంతంలో నిర్మిస్తున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద డ్యామ్ ప్రభావం పల్లపు ప్రాంతాలపై పడదని ఆమె చెప్పారు. ఆ డ్యామ్‌ను ఉపగ్రహ చిత్రాల ఆధారంగా దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం నియంత్రణ కు చైనా ఉపయోగించుకోవచ్చు. చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్‌హువా వార్తా సంస్థ ఉటంకించిన అధికార ప్రకటన ప్రకారం, తుదకు 2024 డిసెంబర్ 25న అన్ని సందేహాలను పరిహరిస్తూ వెలువరించింది. ఇప్పుడు భారత్ అభ్యంతరం చెప్పడంతో అంతగా భయపడాల్సిన అవసరం లేదని అంటోంది. సీమాంతర నదుల అభివృద్ధి పట్ల చైనా ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటున్నట్లు, టిబెట్‌లో జలవిద్యుత్ అభివృద్ధిపై దశాబ్దాల పాటు అధ్యయనం చేసినట్లు, ప్రాజెక్టు భద్రతకు, పర్యావరణ, వాతావరణ పరిరక్షణకు సముచిత చర్యలు తీసుకున్నట్లు మావో నింగ్ చెబుతున్నా నమ్మశక్యంగా లేవు. భారత సరిహద్దుకు సమీపంగా టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై 137 బిలియన్ యుఎస్ డాలర్లు విలువ చేసే భూగ్రహంపై అతిపెద్ద మౌలిక

వసతుల ప్రాజెక్టుగా పేర్కొంటున్న ప్రపంచంలోనే ప్రతిపాదిత అతిపెద్ద డ్యామ్ నదీ పరివాహక దేశాలు భారత్, బంగ్లాదేశ్‌లలో ఆందోళనలు కలిగిస్తోంది. డ్యామ్‌పై మొత్తం పెట్టుబడి ఒక ట్రిలియన్ యువాన్లు (137 బిలియన్ డాలర్లు) దాటిపోగలదు. ప్రపంచంలోనే అతిపెద్దదిగా పరిగణిస్తున్న చైనా సొంత త్రీ గాడ్జెస్ డ్యామ్ సహా ఈ గ్రహంపై ఏ ఇతర ఒక్క మౌలికవసతుల ప్రాజెక్టు ఖర్చును మరుగుజ్జును చేస్తుంది. హిమాలయ పర్వత ప్రాంతంలో ఒక భారీ లోయలో డ్యామ్‌ను నిర్మించడమన్నది పొరుగున ఉన్న మనపై జలయుద్ధ ట్యాంకును ఎక్కు పెట్టడమే. కైలాస శిఖరం నుంచి టిబెట్ మీదుగా భారత్, బంగ్లాదేశ్‌లకు పేర్ల మార్పుతో ప్రవహిస్తున్న నదిపై మెగా డ్యామ్‌ల నిర్మాణం గురించి పోటాపోటీగా వ్యవహరిస్తున్నా రెండు దేశాలు సీమాంతర నదులకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు 2006లో నిపుణుల స్థాయి యంత్రాంగం ను ఏర్పాటు చేశాయి. దాని కింద వరద కాలాల్లో బ్రహ్మపుత్ర నది, స్లటెజ్ నదికి సంబంధించి జలప్రవాహ సమాచారాన్ని భారత్‌కు చైనా అందజేస్తున్నది. సరిహద్దు అంశానికి సంబంధించి భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు ఎన్‌ఎస్ఎ అజిత్ దోవల్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి మధ్య డిసెంబర్ 18న బీజింగ్‌లో జరిగిన చర్చల్లో సీమాంతర నదుల డేటా పంచుకోవడమైంది. సీమాంతర దేశాలపై దూకుడుగా వ్యవహరించేందుకు తన డ్యామ్‌లను ఉపయోగించుకుంటున్న చరిత్ర చైనాది. ఏడాది పొడుగునా వర్షపాతంలో గణనీయమైన పెరుగుదల ఉన్నది. జూలై, సెప్టెంబర్ మధ్య గరిష్ఠంగా ఉంటుంది. బ్రహ్మపుత్ర నది రెండు అధిక నీటిమట్టం సీజన్‌లను చూస్తుంటుంది. ఈ క్రమంలో బ్రహ్మపుత్ర ద్వారా నీటిని ఒక్కసారిగా వదిలితే అది భారత్‌ను ముంచెత్తే ప్రమాదం ఉందన్న ఆందోళన వస్తోంది. దీంతో దీనిపై భారత్ గట్టిగానే వ్యతిరేకిస్తున్నా..అడ్డుకోవడమే మంచిది.

## ఢిల్లీ ఎన్నికలకు
# మోగిన నగారా

మొదటి పేజీ తరువాయి

ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

## తెలుగు మహాసభలు
# పెట్టిందెవరు?

మొదటి పేజీ తరువాయి

తెలుగు మహాసభలు పెట్టిన వాడికి బుద్ధి లేదా? ముఖ్యమంత్రే తెలవని వాళ్లు యాంకర్ అవుతారా? యాంకరింగ్ చేసే వ్యక్తికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎవరో కూడా తెలియదా..అసలు ఆ యాంకర్‌కు తెలుగు వచ్చా‘ అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏదైనా పెద్ద కార్యక్రమం నిర్వహించే ముందు నిర్వాహకులు అన్ని చూసుకోని నిర్వాహించాలి కానీ ఇలాంటి తప్పిదాలు ఎలా చేస్తారని నిలదీశారు. ఇలాంటి పొరపాటు ఎలా చేస్తారని మండిపడ్డారు. తాను ఏదైనా కార్యక్రమంలో పాల్గొనే ముందు అన్ని సరిగా ఉన్నాయా లేదా అని పరిశీలించుకుంటానని.. ముఖ్యమైన విషయాలు మర్చిపోకుండా పేపర్ మీద రాసుకుంటానని స్పష్టం చేశారు. ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించి సీఎం పేరు ఎలా మర్చిపోతారని ప్రశ్నించారు. దీని వెనుక ఏదో కుట్ర జరుగుతోందని కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ సభలకు మెదటి రోజున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా వచ్చారు. చివరి రోజున ఈ సభల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్న విషయం తెలిసిందే.

# ప్రియాంకగాంధీపై బిజెపి నేత అనుచిత వ్యాఖ్యలు

### పరస్పర దాడులకు తెగబడ్డ కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు
### నాంపల్లి బిజెపి కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి
### ప్రతిగా గాంధీభవన్‌పై దాడికి దిగిన బిజెపి శ్రేణులు
### రంగంలోకి దిగి చెదరగొట్టిన పోలీసులు



**హైదరాబాద్,జనవరి7తెలుగు వెలుగు:**

బిజెపి, కాంగ్రెస్ శ్రేణులు పరస్పర దాడులతో హైదరాబాద్ నాంపల్లి ప్రాంతంలోని ఈ రెండు పార్టీ ఆఫీసుల వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై ఢిల్లీ బీజేపీ కాల్కాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బిదురి చేసిన వ్యాఖ్యలపై వివాదం కొనసాగుతోంది. రమేష్ బిదురి వ్యాఖ్యలకు నిరసనగా, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కేంద్ర మంత్రులను అడ్డుకోవాలని యూత్ కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ నాంపల్లి బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేసి, రమేష్ బిదూరి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ దాడిలో ఓ బీజేపీ కార్యకర్త తలకు తీవ్ర గాయాలపాలయ్యాడు. దీనికి ప్రతిగా, కోపోద్రిక్తులైన బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలపై కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నించడంతో, ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తరవాత బిజెపి కార్యకర్తలు దాడికి దిగడంతో గాంధీ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీ భవన్ ముట్టడించేందుకు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున రావడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పెద్దఎత్తున గాంధీ భవన్ వద్దకు చేరుకున్న కాషాయం కార్యకర్తలు అక్కడ ఉన్న ఫ్లెక్సీలను చింపివేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరువర్గాల మధ్య పెద్దఎత్తున ఘర్షణ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బీజేపీ శ్రేణులను అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్టు చేశారు.తెలంగాణలో బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి తీవ్ర రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడిని దురదృష్టకరంగా అభివర్ణిస్తూ, ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తున్నారు. దాడి అనంతరం, బీజేపీ కార్యకర్తలు గాంధీభవన్‌ను ముట్టడించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కానీ పోలీసులు అప్రమత్తమై బీజేపీ శ్రేణులను అడ్డుకోవడంతో, గాంధీభవన్ వైపుగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో, బీజేపీ కార్యకర్తలు రాళ్ల దాడి చేస్తుండగా, పోలీసులు వారిని నియంత్రించేందుకు లాఠీచార్జ్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు, ఈ ఘటన తర్వాత బీజేపీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు చేరుకుని నిరసనలు వ్యక్తం చేసారు.

## రూపాయి బలహీనంతో బంగారం..
# వెండి ధగధగలు..!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడంతో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు ధగధగ మెరిశాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల తులం బంగారం రూ.700 వృద్ధి చెంది రూ.79,700లకు చేరుకున్నది. సోమవారం తులం బంగారం (99.9 శాతం స్వచ్ఛత) ధర రూ.79 వేల వద్ద ముగిసింది. మరోవైపు కిలో వెండి ధర రూ.1300 పుంజుకుని మూడు వారాల గరిష్ట స్థాయి రూ.92,000 వద్ద స్థిర పడింది. సోమవారం కిలో వెండి ధర రూ.90,700 వద్ద నిలిచింది.ఇక 99.5శాతం స్వచ్ఛత గల బంగారం ధర మంగళవారం రూ.700 వృద్ధితో రూ.79,300 వద్ద ముగిసింది. సోమవారం రూ.78,600 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ బంగారం తులం ధర రూ.122 పెరిగి రూ.77,280లకు చేరుకున్నది. మార్చి డెలివరీ కిలో వెండి ధర రూ.551 పుంజుకుని రూ.91,105 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 0.28 శాతం వృద్ధితో 2654.90 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.73 శాతం పెరిగి 30.81 డాలర్లకు చేరింది.

## యూత్ కాంగ్రెస్ దాడి
# దుర్మార్గం

మొదటి పేజీ తరువాయి

పోలీసులను వెంట తీసుకొచ్చి భాజపా కార్యాలయంపై రాళ్లు విసిరారని, పోలీసులు ఇలా వ్యవహరించడం ఎంత వరకు సమంజమని హైదరాబాద్ సీపీని ప్రశ్నించారు. భాజపా తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రోడ్లమీద తిరగలేరని హెచ్చరించారు. రోజు రోజుకూ కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ.. నిరాశతో భౌతిక దాడులకు దిగడాన్ని ప్రజలు క్షమించరన్నారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలు, భౌతిక దాడులకు తావు లేదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉందని భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. దాడిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఆశారాం బాపుకు మధ్యంతర
# బెయిల్ మంజూరు

మొదటి పేజీ తరువాయి

జస్టిస్ ఎంఎం సుంద్రేశ్, జస్టిస్ రాజేశ్ బిందాల్‌తో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను పాస్ చేసింది. ఆశారాం బాపు తరఫున సీనియర్ న్యాయవాది దేవదత్త కమాత్ వాదించారు. ఆయనతో పాటు అడ్వకేట్లు రాజేశ్ గులాబ్ ఇనాందార్, శాశ్వత్ ఆనంద్ కూడా ఉన్నారు. ఆశారాం బాపు అసలు పేరు అసుమల్ సిరుమలాని హర్పలని. జోద్‌పూర్‌లోని అతన ఆశ్రమంలో ఓ టీనేజ్ అమ్మాయిని రేప్ చేసిన ఘటనలో అతన్ని అరెస్టు చేశారు.జోద్‌పూర్ కేసులో బెయిల్ దొరికినా.. మరో రేప్ కేసులో అతని పేరు ఉన్న కారణంగా ఇప్పుడే అతను జైలు విడిచి బయటకు రాలేరు. 2013లో గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఓ మహిళను కూడా లైంగికంగా వేధించినట్లు ఆశారాంపై ఆరోపణలు ఉన్నాయి.

## బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్‌కు
# హైకోర్టు షాక్

మొదటి పేజీ తరువాయి

గత నెల 31న ఇరువైపుల వాదనలు ముగించిన హైకోర్టు.. మంగళవారం తీర్పు వెలువరించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది. ఏసీబీ అరెస్ట్ చేయకుండా 10 రోజుల పాటు మధ్యంతర ఉత్తర్వులు పొడిగించాలన్న కేటీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పుపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చిస్తున్నారు. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని ముందస్తుగానే పిటిషన్ వేసింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం ప్రశ్నించారు. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. నగదు బదిలీలో కేటీఆర్ ఎక్కడా లబ్ధిపొందలేదని, అవినీతి జరిగినట్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. ఫార్మూలా-ఈ కార్ల రేసు నిర్వహణపై జరిగిన ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఫార్ములా -ఈ ఆపరేషన్స్ సంస్థ సంతకాలు చేశాయని ఆయన వాదించారు. పురపాలక శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ మేరకు పలు హైకోర్టు తీర్పులను సిద్ధార్థ్ దవే ప్రస్తావిస్తూ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరారు. ఈ కేసులో ఏసిబి వాదనలు పరిగణలోకి తీసుకున్న హైకోర్టు కొద్దిసేపటిక్రితమే కెటిఆర్ క్వాష్ పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కాగా, సోమవారం ఏసిబి విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. కెటిఆర్ దుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. తన లాయర్ ను ఏసిబి కార్యాలయంలోకి అనుమతించక పోవడంతో ఆయన విచారణకు హాజరవ్వకుండానే తిరిగి వెళ్లిపోయారు. దీంతో విచారణకు హాజరవ్వాలని మరోసారి ఎసిబి అధికారులు కెటిఆర్ కు నోటీసులు ఇచ్చింది.మరోవైపు, ఇదే కేసులో ఇవాళ ఈడీ విచారణ పిలవగా.. తనకు సమయం కావాలని కెటిఆర్ కోరారు. దీంతో ఆయనకు కొంత సమయం ఇస్తున్నట్లు తెలిపింది.

## దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ
# బిఆర్‌ఎస్

మొదటి పేజీ తరువాయి

తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేప్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ప్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు.అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ బహిరంగ విచారణ సైతం కొనసాగుతోందన్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వ లేదని స్పష్టం చేశారు. ఈ కేసు ఇంకా కొనసాగుతుందన్నారు. తాను మంత్రి అయిన తర్వాత.. మా జిల్లా మాజీ మంత్రి తాను ఎదురు పడలేదన్నారు. అసలు ఉన్నాడా? లేడా అన్నట్లుగా ఉందన్నారు. ఫార్ములా కార్ల రేసు వ్యవహరంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు.. ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. తనకు గడువు ఇవ్వాలని ఈడీని ఆయన కోరారు. దీంతో జనవరి 16వ తేదీన హాజరుకావాలని కేటీఆర్‌ను ఆదేశించారు.

# మెట్రో రైలు ప్రయాణించే వారికి 399 రూపాయలతో కూడిన ఈసీజీ, చెస్ట్ ఎక్స్ రే, సి.బి.పి, ఆర్.బి.ఎస్ డాక్టర్ కన్సల్టెంట్ తో కూడిన హెల్త్ ప్యాకేజీ...

## ఇకనుండి కూకట్ పల్లి మెట్రో స్టేషన్ కు ఓమ్ని హాస్పిటల్స్ కూకట్ పల్లిగా నామకరణం..

**మెడికల్ ఎమర్జెన్సీ టైంలో చేయాల్సిన పనుల పైన ప్రత్యేక శిక్షణ తరగతులు....**

**ఇన్ కార్న్ సంస్థ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ కెవిబి రెడ్డిల వెల్లడి...**

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి




మెట్రో రైలు లో ప్రయాణించే వారికి 399 రూపాయలతో కూడిన ఈసీజీ, చెస్ట్ ఎక్స్ రే, సి.బి.పి, ఆర్.బి.ఎస్ డాక్టర్ కన్సల్టెంట్ తో కూడిన హెల్త్ ప్యాకేజీ ను అందిస్తున్నట్లు ఇన్ కార్న్ సంస్థ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు. అలాగే హైదరాబాద్ మెట్రో రైల్లో ప్రయాణించే ప్రయాణికులకు మెట్రో అధికారులు ఓమ్ని హాస్పిటల్స్ యాజమాన్యం సంయుక్తంగా రాయితీలు కల్పించనున్నట్లు చెప్పారు. మంగళవారం కూకట్పల్లి ఓమ్ని ఆసుపత్రి ఆధ్వర్యంలో మెట్రో స్టేషన్లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ కెవిబి రెడ్డి మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులతో పాటు సంస్థ పనిచేసే కార్మికులకు పలు రకాల సేవలు అందించేందుకు ముందుకు వచ్చామని చెప్పారు. అలాగే ఇకనుండి కూకట్ పల్లి మెట్రో స్టేషన్ కు సంబంధించి ఓమ్ని హాస్పిటల్స్ కూకట్ పల్లిగా నామకరణం చేస్తున్నట్లు తెలిపారు. మెట్రో రైల్ సంస్థ లో పనిచేసే ప్రతి ఒక్కరికి తమ ఆసుపత్రి తరఫున మెడికల్ ఎమర్జెన్సీ టైంలో చేయాల్సిన పనుల పైన ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహిస్తామని అన్నారు. ఈరోజు నుండి మెట్రో సంస్థతో తాము కూడా ఒక భాగంగా నిలిచినందుకు ఎంతో సంతోషంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెట్రో రైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధీర్, చీఫ్ స్టాటజీ ఆఫీసర్ మురళి, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ లోకేష్ ,ఓమ్ని గ్రూప్ డైరెక్టర్ పూర్ణిమ రెడ్డి, ఓమ్ని హాస్పిటల్ సీఈవో దుర్గేష్ శివ, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అంకిత్ షా, యూనిట్ హెడ్ మెడికల్ సూపరిెంటెంట్ వారీస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పేదవారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలి...

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పేదవారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలనీ వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పేర్కొన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ లోని రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్ లలో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి పాదయాత్ర చేసి ఇందిరమ్మ ఇండ్లు సర్వే, శానిటేషన్, శివరేజ్, ఎలక్ట్రికల్ పలు సమస్యలను మాధవరం రోజాదేవి రంగారావు ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన లో ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అప్లై చేసుకున్న వారి పేర్లు ఇప్పుడు సర్వే చేసే డేటాలో చాలావరకు లేవని అన్నారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అప్లై చేసుకున్న వాళ్లందరికీ కూడా ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే విధంగా చేయాలని చెప్పారు. అలాగే వాటర్ వాల్ దగ్గర లీకేజ్ అవుతుందని వీలైనంత తొందరగా మరమ్మత్తులు చేయించాలని సింగల్ ఫేస్ లైన్లో కొన్ని వీధులలో లేవని అక్కడ త్రీఫేస్ లైన్లు మార్చాలని, అధికారులకి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సి ఓ వి.ఆర్.కె పాపన్న గౌడ్ పాపా గౌడ్, విద్యుత్ శాఖ ఏఈ పీరు నాయక్, జలమండలి మేనేజర్ ప్రియాంక, కాలనీల సభ్యులు అల్వాల్ గిరిబాబు, మాచర్ల భద్రయ్య, లింగయ్య, కృష్ణ, మల్లేష్ ,మధు, ప్రవీణ్, జగదీష్ గౌడ్, కిరణ్, రవి, నవీన్, రవీందర్ రావు, మోహన్ చారి,జగదీష్, మాధవి రెడ్డి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సొమ్ము ను దుర్వినియోగం చేసి, అహంకారంగా మాట్లాడిన కేటీఆర్ ఇప్పటికైనా నిజం ఒప్పుకోవాలి...

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

తప్పు చేసి దొరికిపోయిన కేటీర్ నీకు శిక్ష తప్పదని, ప్రజల సొమ్ము ను దుర్వినియోగం చేసి అహంకారంగా మాట్లాడిన కేటీఆర్ ఇప్పటికైనా నిజం ఒప్పుకోవాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు.కేటీర్ ఏసీబీ, ఈడీ అధికారులకు సహకరించి నిజాయతీ నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడారు. ప్రజా ధనం పణంగా పెట్టి, దొరలు కోట్లు దోచుకోవాలే ఇదే ఫార్ములా ఈ రేసుకి కారణం అని తెలంగాణ సర్కారు ఎఫ్ఈవో లండన్, గ్రీన్ కో మధ్య త్రై పాక్షిక ఒప్పందం 2002 లో జరిగిందని బిఆర్ఎస్ కు గ్రీన్ కో అనుబంధ సంస్థల నుంచి రూ. 49 కోట్లు అదే ఏడాదిలో వచ్చాయని అన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో దేశంలో అత్యధికంగా వసూలుకు పాల్పడిన పార్టీ ఏదన్న ఉంది అంటే అది బి ఆర్ ఎస్ మాత్రమే అన్నారు. అత్యధికంగా ఎలక్ట్రోరల్ బాండ్ల, ఫండ్ రూపంలో వసూలు చేసిన పార్టీ దేశంలో ధనిక ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. రూ. 55 కోట్లు అక్రమంగా విదేశీ కంపెనీకి పంపిస్తే దానిపై ఈడీ విచారణకు పిలిచిందన్నారు. నాడు తొడకొట్టి సవాలు చేసిన కేటీర్ ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. విచారణ తప్పించుకునేందుకు దొంగ సాకులు లాయర్ ఉంటేనే వస్తానంటూ పారిపోయిన డ్రామారావు ఫార్ములా ఈ రేస్ కు సంబంధించి ప్రభుత్వం పెట్టిన కేసులో ఏముంది లొట్టపీస్ అన్న కేటీర్ ఏసీబీ విచారణకు ఎందుకు బయపడుతున్నారని ఈ ఒప్పందానికి ఎలాంటి చట్టబద్ధత లేదని అనుమతి లేని ఒప్పందంతో పాటు ఫార్ములా రేస్ జరగకముందే ఆ కంపెనీకి హెచ్ఎండీఏ అడ్వాన్సులు కూడా ముట్టజెప్పిందని అన్నారు. కేటిఆర్ ఆదేశాలతో గత ఏడాది (2023 అక్టోబర్ లో) హెచ్ఎండీఏ రూ. 55కోట్లు ఆ కంపెనీకి అడ్వాన్సులు చెల్లింపులు చేసిందనీ ఈ చెల్లింపులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి, కేబినెట్ నుంచి, ముఖ్యమంత్రి నుంచి, మంత్రుల నుంచి ఎలాంటి ఆమోదాలు లేవు అని, ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందన్నారు. కోడ్ ఉన్నపుడు అడ్వాన్సు చెల్లింపులు చేయటం, చాటు మాటూగా రూ.55 కోట్లు ముట్టజెప్పడం వెనుక కేటీఆర్




కీలక పాత్ర పోషించినట్లు స్పష్టమౌతుంది అన్నారు. డిసెంబర్ లో కొత్త ప్రభుత్వం రాగానే ఆ రేసు నిర్వహణను రద్దు చేసిందని, రూ.55 కోట్ల అడ్వాన్సులు తిరిగి ఇచ్చేఎందుకు ఫార్ములా రేస్ కంపనీ నిరాకరించింది అని అన్నారు. అవి ఎలా చెల్లించారు, ఎవరు చెల్లించారని ఆరా తీయటంతో డొంకంతా కదిలింది అన్నారు. ఏసీబీ హాజరు కావాలని కేటీర్ ని కోరితే, హాజరుకాకుండా డ్రామాలు చేశారని, తన నటన విశ్వరూపాన్ని ప్రదర్శించి మహానటుటుడుగా నిరూపించుకున్నారని ఎద్దేవా చేసారు. ఏసీబీ దగ్గరేమో లాయర్ లేకుంటే రానంటూ డ్రామా ఈడీ దగ్గరేమో విచారణకు రాలేనంటూ డ్రామా తప్పు చేయకుంటే ఈ డ్రామాలు ఎందుకో అని సత్యం శ్రీరంగం అన్నారు.

# నూతన ఫార్మేషన్ రోడ్డు పనులను పరిశీలించిన

## పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 07

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో గత కొద్ది రోజుల క్రితం చాంద్ ఖాన్ పల్లి చౌరస్తాలో గల హనుమరెడ్డి సమాధి వద్ద నుండి రాజన్న దాబా వరకు రోడ్డును కలిపే బైపాస్ నూతన ఫార్మేషన్ రోడ్డును నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఈరోజు రోడ్డు పనులను పరిశీలించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్ కార్యక్రమంలో వారితో పాటు పండరెడ్డి, రామకృష్ణ మాజీ ఎంపీటీసీలు, నర్సింలు కౌన్సిలర్,జ్ఞానేశ్వర్, నగేష్, తదితరులతో కలిసి పరిశీలించడం జరిగింది



# స్వతంత్ర టీవీ ఛానల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 07

స్వతంత్ర టీవీ ఛానల్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జగదీశ్వర్ చారి, కురుమ సంఘం తాలుకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు సంగప్ప, సంజీవ్, నాయకులు లక్ష్మణ్ నాయక్, సురేష్, మల్లేష్,సర్దార్ నాయక్, సాయి యాదవ్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.



# యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కొడిమ్యాల: జనవరి 07(తెలుగు వెలుగు).

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మాడల్ స్కూల్ లో యుటిఎఫ్ క్యాలెండర్ ను మంగళవారం రోజున ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.లావణ్య,కొడిమ్యాల మండల టిఎస్ యూటీఎఫ్ మండల ప్రెసిడెంట్ నిషాని మహేందర్,ఉపా ధ్యాయులు ప్రణిత,రమణ,విజయ్ కుమార్, మల్లేశం, తబస్సుమ్, భాగ్యలక్ష్మి,పద్మప్రియ, శిరీష,శరణ్య, ప్రమోద, రాజేశం, రోహిణి, శ్రీధర్, అరుణ, సుధారాణి లు పాల్గొన్నారు.




# మృతులకు నివాళ్లు అర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన

## -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

## బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ కార్యకర్తలు నాయకులు

వనపర్తి ప్రతినిధి జనవరి 7 తెలుగు సత్తా న్యూస్

వనపర్తి పట్టణం 7 వ వార్డు కు చెందిన కంచే రవి అనారోగ్యం తో మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణం 24వ వార్డుకు చెందిన ఆనంద్ గౌడ్ అనారోగ్యం వల్ల మరణించాడు ఇట్టి విషయం తెలుసుకొని వారికి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యుల కు దైర్యం కల్పించిన వనపర్తి పట్టణం 32 వ వార్డు కు చెందిన బీ ఆర్ యస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సతీష్ తల్లి రుకునమ్మ మరణించడం ఇట్టి విషయం తెలుసుకొని వారికి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులకు దైర్యం కల్పించిన మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన కార్యకర్తలు గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్ కౌన్సిలర్ నాగన్న యాదవ్ ఉంగ్లం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి స్టార్ రహీమ్ చిట్యాల రాము చిలుక సత్యం సాగర్ జోహెబ్ హుస్సేన్,మహేశ్వర్ రెడ్డి అఖిలేందర్,నందిమల్ల.సుబ్బతోట.శ్రీను మల్లికార్జున స్వామి జ్ఞానేశ్వర్ ,తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా ఉద్యమాలను బలపరచండి:

## సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు...

-కూసుమంచి తెలుగు వెలుగు ప్రతినిధి

కష్టజీవుల శ్రమను దోచుకుంటున్న దోపిడిదారుల పై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ.. శ్రమజీవుల తరఫున నిత్యం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తున్న సిపిఎం ను ఆదరించి, ప్రజా ఉద్యమాలను బలపరచాలని సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ (రాజు) పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఫండ్ క్యాంపియన్ లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ రైతంగ పోరాట త్యాగాల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని కొనసాగుతున్న శ్రమజీవుల పార్టీ సిపిఎం ప్రైవేటీకరణ ముసుగులో మూడు దశాబ్దాలుగా దేశ సంపదను కార్పొరేట్ దోపిడీ గద్దలకు దోచిపెడుతున్న కేంద్ర పాలకులపై రాజీలేని పోరాటాలు 17 సార్వత్రిక సమ్మెలు నిర్వహించిన చరిత్ర సిపిఎం పార్టీ కే సొంతం.అలానే నిత్యవసర ధరలు తగ్గించాలని ,పేద మధ్యతరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించి సంపన్నుల నుండి వసూలు చేయాలని పోరాడుతుందని ,మతం పేరుతో మంటలు, కులం పేరుతో కుంపట్లు ,ప్రాంతాల పేరుతోవివాదాలు,దేవుడు పేరుతో రాజకీయాలు, ఎన్నికల బాండ్ల పేరుతో అంతులేని అవినీతి అక్రములపై రాజులేని పోరాటాల నిర్వహిస్తున్నా పార్టీ సిపిఎం అన్నారు. గత పాలకుల విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించి, పోడు రైతులకు హక్కుపత్రాలు సాధించామని, ధాన్యం కొనుగోలు కోసం, గిట్టుబాటు ధర కోసం, పంట నష్టపరిహారం, రైతు రుణమాఫీ కోసం, కౌలు రైతుల సమస్యలపై ఎన్నో ఉద్యమాలు, నిర్వహించామని. నేడు అధికార పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు కోసం నిరంతరం పోరాడుతున్నామని, ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతూనే ఉంటామని తెలియజేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం కోసం, ప్రజల చైతన్య పరచడం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని, జిల్లాలో నిరుపేదలకు 6 కేంద్రాలలో ప్రతినెల వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, అలాగే పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాకు మీరు ఇచ్చే ప్రతి రూపాయి ప్రజా పోరాటాలకు, ప్రజా సేవలకు వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, కర్ణబాబు, గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు వెంగళరావు పాల్గొన్నారు.



### జనవరి 9న ఆల్ ఇండియా డిమాండ్ డే కలెక్టరేట్ ముందు

# ధర్నాను జయప్రదం చేయండి.

## జిల్లా అధ్యక్షులు మల్లీది నాగేశ్వరరావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

అఖిలభారత ఐక్య రైతు సంఘం ఎ ఐ యు కె ఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రాయల వెంకట్ నారాయణ భవనం పిండిప్రోలు గ్రామంలో పాలేరు డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల జనరల్ ఏఐయుకేఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మల్లీ ది నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతులకు మద్దతు ధర ఇవ్వాలని. ఎం ఎస్ పి ని చట్టబద్ధం చేయాలని. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రోజుకు 600 రూపాయలు కూలి చెల్లించాలని 200 రోజుల పని దినాలు కల్పించాలని. చిన్న సన్న కారు మధ్యతరగతి రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని. సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం అమలు చేయాలని. అటవీ హక్కుల చట్టం 2006ను సమగ్రంగా అమలు చేయాలని. పోడు సాగుదారులందరికీ పట్టాలి ఇవ్వాలని. భూమిలేని వారికి భూమి అనార్థులకు ఆహారం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని . ఈ సమస్యలన్నీ పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు చేస్తామని అందులో భాగంగానే జనవరి 9న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని నాగేశ్వరరావు అన్నారు. అనంతరం గోడ పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ( ఏఐయుకేఎస్) తెలంగాణ రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు . పాలేరు డివిజన్ కార్యదర్శి మారుతి మల్లయ్య. పాలేరు డివిజన్ అధ్యక్షులు బానోతు శంకర్ అధ్యక్షతన జరిగినది.ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. ఏఐపీకే మిస్ పాలే డివిజన్ అధ్యక్షులు సోమనపల్లి వెంకటేశ్వర్లు. వడ్లమూడి వెంకయ్య. బండి వీరయ్య. రాయింఢ్ల సుధాకర్. కత్తుల మల్లయ్య . తాత హనుమంతరావు. శ్రీ మోను. తదితరులు.



# కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

ఐనవోలు మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఫంక్షన్ హాల్ నందు ఐనవోలు మండల పరిధిలోని వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 77 మంది లబ్ధిదారులకు 77 లక్షల 8వేల 932 రూపాయల విలువ గల చెక్కులను మంగళవారం రోజున టెక్యాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నిరుపేద ప్రజలకు ఎంతోఅండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం నిలుస్తుందని తెలిపారు.ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని ఐనవోలు మండల పరిధిలో ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు వసూలు చేసినా కానీ నా దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాననీ ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వద్దని అర్హులను ఎంపిక చేసి కచ్చితంగా ఇస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం ద్వారా ఏడాదికి 12,000 రూపాయలు అందిస్తుంది. 10 ఏళ్లలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు మన ప్రభుత్వం జనవరి 26 తర్వాత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.వచ్చే కొత్త సంవత్సరం నాటికి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన తులం బంగారం గ్యారెంటీ కూడా అమలులోకి రావాలని కోరుకుంటున్నాను అన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా



ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, పోలేపల్లి బుచ్చిరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరగంటి మోహన్, మాజీ ఎంపిటిసి మధు, ఎస్టీ సెల్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, ఐనవోలు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'చందు ' క్లిక్ కి జాతీయ బహుమతి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయి ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ వర్క్షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో కన్సొలేషన్ విభాగంలో ప్రథమ బహుమతి లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120 మందికి పైగా దిగ్గజ ఫొటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని బొండాస్ అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, జీవన శైలి విధానాలపై ఈ వర్క్ షాపు జరిగింది. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీపడిన చందుకి కన్సొలేషన్ విభాగంలో బహుమతి లభించడం విశేషం. చందుకి జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.



# నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన

## ఎమ్మెల్యే కృష్ణారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బి ఆర్ ఎస్ వి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి బి.ఆర్ ఎస్ వి నాయకులు వి.యశ్వంత్ కుమార్, జి.శ్రీనివాస్, కె.రోజా, రాజు, పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

## బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

మంగళవారం రోజున హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాస్త ప్రజా రోదనగా మారిందని, ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకొక కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ పాతాళంలోకి పాతేస్తారని హెచ్చరించారు.రేవంత్ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలం చెందిందని,దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి,బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.



# ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న

## ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

## టేస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు

## నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమీక్ష సమావేశంలో భాగంగా తొలుత శ్రీ మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్లగా ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం ఆలయంలో ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు టేస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి , జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, మున్సిపల్ కమిషనర్ తనాజీ వాకడే అనంతరం ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే, చైర్మన్, మేయర్ కలెక్టర్, కమిషనర్ కు స్వామివారి శేష వస్త్రాలు అందజేసి ఆశీర్వచనం చేయడం జరిగింది.





# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన

## పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 07**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి స్వగృహం లో మనూర్ మండల కేంద్రానికి చెందిన అరుణ్ గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయినా 60.000 వేయిల రూపాయల చెక్కును నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు లబ్ధిదారునికి అందించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులుఈ కార్యక్రమంలో వారితోపాటు పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, నరేష్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సీనియర్ నాయకులు జి సమ్మిరెడ్డి జన్మదిన వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

ఆల్విన్ కాలనీ ఫేస్ 2 కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ జి. సమ్మిరెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. సమ్మిరెడ్డి జన్మదిన శుభసందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో కార్పొరేటర్ సమ్మిరెడ్డి ని శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, జిల్లా గణేష్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, రాజేందర్, సంతోష్ బిరాదర్, సందీప్, నరసింహులు, ప్రశాంత్, వరలక్ష్మి, అరుణ కుమారి, మంజుల, శైలజ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పిన

## గడువంశీయ కులస్తులు..

**తెలుగు వెలుగు ప్రతినిధి. రాయికల్. జనవరి 7.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి ఆదేశానుసారంగా వేసిన బీసీ కమిషన్ ఎనిమిది అనుచిత వాక్యంలో కూడిన పలకలేని విధంగా ఉన్న కులాల పేర్లు మార్పిడిలో భాగంగా దొమ్మర కులానికి చెందిన వారిని గడ వంశీయులుగా గుర్తిస్తూ గెజిట్లో పొందుపరచడానికి సంకల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా చంద రమేష్ చందాబాబు తదితరులు మాట్లాడుతూ ఎన్నో తరాల నుండి ఉన్న తమ కులం పేరుని మార్చడం హర్షం వ్యక్తం చేస్తూ వారి వారాహి దేవుడైన గడ వంశీయులుగా గుర్తించినందుకు ప్రభుత్వాన్ని గుండెల్లో గుర్తుంచుకుంటామని 2025 సంవత్సరం మరియు కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప మార్పు చేసిందని ప్రభుత్వానికి ప్రత్యేక ప్రధాన ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ ఉద్యమంలో పాల్గొన్న వీరి రాష్ట్ర నాయకత్వానికి ఉద్యోగుల సంఘానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ త్వరలో ప్రభుత్వానికి క్షీరాభిషేకం చేస్తూనే ఉద్యమకారులకు సన్మానం చేస్తామని అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్టీ ఏసి అట్రాసిటీ కమిటీ మెంబర్ కురుసంగ వేణుమాట్లాడుతూ రాజుల నుండి రాజ్యాల కాలం నుండి రాజ్యాంగ కాలం వచ్చిన హక్కులు కల్పించారు కానీ మన వాదాన్ని ఏమంటే పెట్టే విధంగా మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న కులం పేరు మార్చడం ఎంతో ఆనందమని గత ప్రభుత్వం కూడా వీరిని ఎంబీసీలుగా గుర్తించి అధికారుల సందర్శించి ఆశలు కల్పించి ఎంతో మేలు ప్రణాళికల రూపొందించినప్పటికీ వారిని ఆచరణలో అమలు పట్టకపోవడం కొంత సూచనీయమని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయకుండా రోడ్డు పక్కన స్థలాలతో కోటీశ్వరులుగా కనిపించే వీరు కూటికి లేని పరిస్థితిలో ఉన్నప్పటికిని క్షేత్రస్థాయిలో గుర్తించి వీరికి ఉపాధి కల్పన కల్పించాలని అన్నారు ఈ సందర్భంగా నిజమైన రాజ్యాధికారం వచ్చిన రోజే అసలైన హామీలు అమలుపరిచినట్టని ఏది ఏమైనా ఒక గొప్ప శుభ సూచకమని త్వరలో జిల్లా వ్యాప్తంగా ఏళ్లపై లెక్కించబడ్డ ఈ కులాలని రాయికల్లో సమీకరించి ఒక సదస్సు నిర్వహించనున్నట్లు అన్నారు అట్టి సదస్సులో ఉద్యమకారులకు స్ఫూర్తి దాతలను ఘనంగా సన్మానిస్తామని ఆదివాసుల దళిత హక్కుల పోరాటతో సమితి ఎప్పుడు వీరి వెంటే ఉంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో గడ వంశీయ కుల పెద్దలు చంద పాపయ్య పోచయ్య పాపయ్య శీను కృష్ణ సురేష్ సురేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు



# నర్సంపేట ఐఎంఏ ఆధ్వర్యంలో పెంచిన ఓపి మత్తు డాక్టర్ల ఫీజులను వెంటనే విరమించుకోవాలి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

నర్సంపేట పట్టణంలోని సిపిఐ (ఎం-ఎల్) పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ (ఎం-ఎల్) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మోడెం మల్లేశం,నర్సంపేట పట్టణంలోని ఐఎంఏ డాక్టర్లు గత రెండు రోజుల క్రితం సమావేశమై ఓ పి సేవలకు 300 రూపాయల నుండి 400కు రూపాయలకు మత్తు డాక్టర్ల ఫీజు 2000 రూపాయల నుండి 2500 రూపాయలకు పెంచాలని నిర్ణయం చేయడం జరిగినది. ఇది నర్సంపేట ప్రాంత ప్రజలపై మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా ఉన్నది.ఇప్పటికే నర్సంపేట పట్టణంలోని డాక్టర్లు హాస్పిటల్ యాజమాన్యాలు ఆర్ఎంపీ డాక్టర్లతో రహస్య ఒప్పందాలు చేసుకొని వైద్యం కోసం వచ్చిన పేషంట్ల నుండి ఓ పి ఫీజు కింద 300 రూపాయలు టెస్టుల పేరుతో ఒక పేషెంట్ నుండి 1500 నుండి 2000 రూపాయలు ఒకవేల పేషంటును గనుక హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకుంటే ఒక రోజుకు బెడ్ చార్జ్ కింద 3000 నుండి 5000 రూపాయలు డాక్టర్ ఫీజు నర్స్ ఫీజు మెయింటెనెన్స్ ఫీజు ఇలా అనేక రకాలుగా చార్జీలు వేసి రోగి నుండి ఒక రోజుకు వేళల్లో గుంజు వేయడం జరుగుతున్నది. దానికి తోడు తమకు నచ్చిన మెడికల్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని, తమ ఇష్టానుసారమైన ఎమ్మార్పీ రేట్లను మందులపై ముద్రించుకొని, సుమారుగా ఒక పేషెంట్ నుండి మందులపైన మూడు వేల నుండి 5వేల ఐదువేల రూపాయల వరకు లాగటం జరుగుతున్నది. అలాగే చిన్న ఆపరేషన్ నుండి మొదలుకొని డెలివరీ గర్భసంచి ఆపరేషన్లకు 30 నుండి 50, 60 వేల వరకు రూపాయలు పేషెంట్ నుంచి లాగేసుకోవడం జరుగుచున్నది. నర్సంపేట పట్టణంలోని హాస్పిటల్లలోఎలాంటి కనీస సౌకర్యములు లేకుండానే కార్పోరేట్ స్థాయిలో ఫీజులను లాగి వేస్తూ ఉన్నప్పటికీ దీనిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటం జరుగుచున్నది. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వం నుండి తీసుకున్న పర్మిషన్ కు విరుద్ధంగా తమ నర్సింగ్ హోమ్ లను నడుపుతూ రోగుల నుండి లక్షల రూపాయల్ని సొమ్ము చేసుకోవడం జరుగుచున్నది.మరోవైపున ఇప్పటికే నర్సంపేట పట్టణంలోని ప్రైవేట్ నర్సింగ్



హోమ్ లలో హాస్పిటల్లో తీసుకుంటున్న ఫీజులు ఆకాశాన్ని అంటి ఉన్నప్పటికీ, మరోవైపున మళ్లీ ఓ పి తదితర చార్జీలను పెంచి పేషంట్ల నుండి ఇష్టానుసారంగా దోపిడి చేయుటకు నర్సంపేట ఐఎంఏ డాక్టర్లు సిద్ధపడుతున్నారు. కావున నర్సంపేట ఐఎంఏ డాక్టర్లు ఇప్పటికైనను పునరాలోచన చేసి ఓపి మత్తు డాక్టర్ల మరియు తదితర సేవల కోసం పెంచే ఫీజులను విరమించుకోవాలని కోరుతున్నాము.అలాగే సంబంధిత అధికారులు నర్సంపేటలోని నర్సింగ్ హోమ్ లలో తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న హాస్పిటల్స్ పైన, డాక్టర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ సమావేశంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి, జిల్లా నాయకులు కామ్రేడ్ భూమా అశోక్, కామ్రేడ్ రామచందర్, కామ్రేడ్ బర్ల గౌరయ్య పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు

**తెలుగు వెలుగు కూసుమంచి**

రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా తిరుమలాయ పాలెం సెంటర్ లో హెల్మెట్ ధరించని వాళ్లకు హెల్మెట్ పంపిణి చేసి, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ధరించాలని కోరడం జరిగింది.-%ూనూ% తిరుమలాయ పాలెం.




## తూతూ మంత్రంగా ఐనవోలు జాతర సమీక్షా సమావేశం

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

ఐనవోలు మల్లన్న జాతారపై సమీక్ష సమావేశం తుతూ మంత్రమంగానే అన్నట్లుగా సాగింది. గత ఏడాది అంగు ఆర్బాటాలతో జాతర సమీక్షలో కొట్ల రూపాయల నిధులను విడుదల చేస్తున్నామని చెప్పుకొచ్చిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు చందంగా మారింది.ఆలయ అభివృద్ధి వరంగల్ జిల్లాలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని లక్షల మంది భక్తులు వచ్చే పెద్దజాతరగా సాగుతున్నా జిల్లా నుండి దేవాదాయ శాఖ మంత్రిగా కొండ సురేఖ ఉన్నప్పటికి జిల్లాకి కూతవేటు దూరంలో ఉన్న ఆలయ అభివృద్ధి పై జరుగుతున్న సమీక్ష సమావేశంకు రాకపోవడం చర్చనీయంశంగా మారింది.సమీక్ష సమావేశ కార్యక్రమం కాస్త మొక్కుబడిగా వచ్చామా పోయామ అన్నట్టుగా కొనసాగింది. గత సంవత్సరం ఆలయ అభివృద్ధి కమిటీని హడావుడిగా ప్రకటించినా ఈసారి కనీసం ఉత్సవ కమిటీపై ఊసే లేకుండా పోయింది. ఈ సమావేశానికి అన్నిశాఖల అధికారులు హాజరైనా ఆలయ ఏర్పాట్లపై అధికారులకు ఈ సారి చాలెంజ్ గానే మారింది.ఈ సారి జాతరకు కేవలం ఇంకా 6 రోజుల సమయం మాత్రమే ఉన్నప్పటికి జాతరకు వచ్చే భక్తులకు ఇక్కట్లు తప్పవని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.




## పార్టీ ఫండ్ వసూలు చేసిన సిపిఎం నాయకులు

**తెలుగు వెలుగు కూసుమంచి**

ఈరోజు కూసుమంచి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఫండ్ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ డివిజన్ కమిటీ సభ్యులు శ్రీలం గురుమూర్తి సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు కరుణ బాబు ,మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు నెల్లూరి వెంగళరావు పాల్గొని 32 కుటుంబాల నుంచి 34,900 వాగ్దానం 22 కుటుంబాల నుంచి 14700 వసూలు చేయడం జరిగింది.ఈరోజు కూసుమంచి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఫండ్ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ డివిజన్ కమిటీ సభ్యులు శ్రీలం గురుమూర్తి సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు కరుణ బాబు ,మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు నెల్లూరి వెంగళరావు పాల్గొని 32 కుటుంబాల నుంచి 34,900 వాగ్దానం 22 కుటుంబాల నుంచి 14700 వసూలు చేయడం జరిగింది.



## మానవత్వం చాటుకున్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**తెలుగు వెలుగు ఖమ్మం**

ఖమ్మం ఎంపీ గారి మానవత్వం.. పేదల..పెద్దాస్పత్రిలో ఫ్రీజర్ల ఏర్పాటుకు రూ.8లక్షలు మంజూరు చేసిన రామసహాయం రఘురాం రెడ్డి గారు వివరాలు వెల్లడించిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ ఖమ్మం: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి మార్చురీలో శీతల శవ పేటికలు (ఫ్రీజర్ల) ఏర్పాటుకు ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి గారు రూ.8 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఆ వివరాలు..

గతేడాది అక్టోబర్ 22వ తేదీన ఖమ్మం ఎంపీ గారు పెద్దాస్పత్రిని సందర్శించిన సందర్భంలో ఫ్రీజర్ల కొరత ఉందని సూపరింటెండెంట్ ద్వారా తెలుసుకున్నారు. దీంతో ఆయన స్పందించి.. ఫ్రీజర్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ క్రమంలో ఆరు ఫ్రీజర్ల కొనుగోలుకు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.8 లక్షలను కేటాయించారు. సత్వరమే సమకూర్చాలని తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్, అధికారులు, వైద్య సిబ్బంది ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.




## విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా చూడాలి

**-ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.**

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**

సదాశివపేట మండలంలో గల ముభారక్ పూర్ (బి) మరియు ఇశ్రీతాబాద్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ముభారక్ పూర్ (బి) పాఠశాలలో విద్యార్థులకు తరగతి వారీగా కనీస సామర్థ్యాలు తెలుగు,ఇంగ్లీష్ చదివించి, వ్రాయించడం జరిగిందని మరియు చతుర్విధ ప్రక్రియలు చేయించడం జరిగిందని, విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ చాలా బాగా చదవడంతోపాటు, వ్రాశారని,చతుర్విధ ప్రక్రియలు చేయడం జరిగిందని తెలిపారు, ఇశ్రీతాబాద్ పాఠశాలలో విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాల్సి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు మమత, యూసుఫ్, సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు





## చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామంలో లక్షడప్పులు వెయ్యి గొంతులు చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న జరగబోయే కార్యక్రమానికి ప్రతి గ్రామంలో డప్పు కళానాయకులను మాదిగ జాతి యావత్తును చైతన్య పరుస్తూ అందులో భాగంగా పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ కమిటీలు కూడ వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా డప్పు కళాకారుల అధ్యక్షులు కేతపాక రాజు మాదిగ. ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ. మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్ మాదిగ. సీనియర్ డప్పు కళాకారులు నామిండ్ల శంకర్ మాదిగ. చింత నెక్కొండ గ్రామంలో డప్పు కళాకరుల గ్రామ అధ్యక్షులు దబ్బెట చిరంజీవి మాదిగ. ఉపాధ్యక్షులుగా తాళ్ల వెంకన్న మాదిగ. ప్రధాన కార్యదర్శిగా తాళ్ల యాకయ్య (చిన్న)కన్నం యాకుబ్ మాదిగ. కోశాధికారిగా దబ్బెట యాకన్న మాదిగ. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మరియు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని కూడ ఎన్నుకోవడం జరిగింది గ్రామ అధ్యక్షులుగా తాళ్ల యాకన్న మాదిగ. ఉపాధ్యక్షులుగా దబ్బెట నరేష్ మాదిగ. ప్రధాన కార్యదర్శిగా దబ్బెట యాలాద్రి మాదిగ. కోశాధికారిగా జీడి భాస్కర్ మాదిగ. సలహాదారులు దబ్బెట నరసయ్య. బొమ్మెర రాజు. జీడి గట్టయ్య. జీడి ప్రసాదు. దబ్బెట నాగరాజు. ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## క్షత్రియ సమాజ్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి,జగద్గిరిగుట్ట క్షత్రియ సమాజ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరేకెపూడి గాంధీ మంగళవారం ఆవిష్కరించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,డివిజన్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, కూకట్పల్లి డివిజన్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి,ఆస్బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేష్ ఇతర నాయకులతో కలిసి క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ సంఘం అధ్యక్షుడు కె హనుమంతరావుని అభినందిస్తూ సమాజ సేవలో ముందుండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కె సమాజ్ అధ్యక్షుడు కే హనుమంతరావు తో పాటు సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణారెడ్డి, మాయ రాజయ్య,చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,శ్రీ కాంత్,సత్యనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి,జాయింట్ సెక్రటరీ డీ నాగేందర్ కోశాధికారి జి శివ,అడ్వైజర్స్ ఎం నాగరాజు,డీ. దశరథ్,సభ్యులు బీ రఘు డి మానిక్,జె లక్ష్మీనారాయణ,రవీందర్ రెడ్డి,లక్ష్మీనారాయణ గుప్త, రంగారెడ్డి,రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ధర్నా పేరుతో బిజెపి కార్యాలయం పై దాడి చేయడం అమానుషం...

**లంగటి నరేందర్ రెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధర్నా పేరుతో బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడి చేయడాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు లంగటి నరేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ రాష్ట్ర కార్యాలయం పై దాడి చేయించడం సిగ్గుచేటని అన్నారు. ఎవరైనా ప్రశ్ని%శీ%చి మాట్లాడితే దాడులు చేయించడం రేవంత్ రెడ్డి కి అలవాటుగా మారిందని దాడి కి ప్రతి దాడి తప్పదని చర్చరించారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులకు వెంటనే అరెస్టు చేసి హత్యాయత్నం కేసులు పెట్టాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## కార్యకర్త కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 07**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం ఖానాపూర్ (కే) గ్రామానికి చెందిన చాకలి సాయిలు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి నాయకులు నర్వ బాలరాజ్ ఉప్పరి మోహన్ వడ్ల బ్రహ్మం హనుమంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## వేయి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన
# విజయవంతం చేయండి

:- ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్.

ఎమ్మార్పీఎస్ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు నక్క సతీష్ మాదిగ.

:- తెలుగు వెలుగు ప్రతినిధి. రాయికల్. జనవరి 7.

ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో లక్ష డప్పులు వేల గొంతుకలతో మాదిగల గుండె చప్పుడు వినిపిస్తామని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నక్క సతీష్ మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు జగిత్యాల పట్టణ అధ్యక్షులు బొల్లారపు దివాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటం సాగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు తమ పోరాటం సాగిస్తామన్నారు. మాదిగల అస్తిత్వం కోసం ఫిబ్రవరి 7 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జగిత్యాల నియోజకవర్గం మాదిగ,మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గం ఇంచార్జ్ చిర్ర లక్ష్మణ్ జగిత్యాల నియోజకవర్గ కో కన్వీనర్ పొడేటి సునీల్, రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్, టౌన్ గౌరవ అధ్యక్షులు సంగెపు ముత్తు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతాయి...

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందుతాయని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని కేటీఆర్ కాలనీలో తెలంగాణ ప్రభుతం అదేశాలమేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మునిసిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ లో లబ్ధిదారుల వివరాలు పొందుపరచడం జరుగుతుందని అన్నారు. సొంత స్థలం ఉండి లేదా రేకుల ఇల్లు ఉన్న లబ్ధిదారులను ఎంపికచేసి వారు స్లాబు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపునుండి ఐదు లక్షల రూపాయల ఆర్థికసాయం అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, జిల్లా గణేష్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, వెంకటేష్, షకీల్ మున్నా, నరసింహులు, గౌస్, యాకుబ్, అలీ, ఇస్మాయిల్, నాయక్, సి.ఓ ముస్తఫా, సౌందర్య, కృష్ణవేణి, వనజ, మున్నీ, లలిత, రషీద, వరలక్ష్మి, అరుణ కుమారి, మంజుల, శైలజ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర యువజన ఉత్సవాల్లో పాల్గొన్న

జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్

వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు

హైదరాబాదు లో యువజన సర్వీసుల శాఖ. కార్యాలయంలోతెలంగాణ రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యువజన సర్వీసులు మరియు పర్యాటకం సంస్కృతిక శాఖ ప్రధాన కార్యదర్శి స్మిత సబర్వాల్ (ఐఏఎస్) మరియు వాసం వెంకటేశ్వర్లు (ఐఏఎస్) డైరెక్టర్ యువజన సర్వీసుల శాఖ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో మరియు విద్యా రాజకీయ రంగంలో అంబేద్కర్ భావజాలాన్ని క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ను స్మిత సబర్వాల్ సన్మానించి జ్ఞాపికను అందించడం జరిగింది




## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాల్సిన బాధ్యత
# రెవెన్యూ అధికారులది:

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

**తహసిల్దార్ లు, ఆర్డీవోలు, ప్రత్యేక అధికారులులతో కలెక్టర్ సమీక్ష**

**గ్రామాలలో రెవెన్యూ అధికారులు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగేట్లు చూడాలి.**

**అర్హులైన నిరుపేదలు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు .**

**ఫిర్యాదులు రాకకుండా గ్రామ సభల్లో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేయాలి.**

**కొల్లూరు తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో బస్తీ దావఖానా, అంగన్వాడి కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల ఏర్పాటు చేయాలి.**

సంగారెడ్డి, జనవరి 07:-
తెలుగు వెలుగు ప్రతినిధి

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వచ్చిన దరఖాస్తులను వ్యక్తిగతవిచారణ జరిపి,గ్రామసభలలో చర్చించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీవోలు తహసిల్దార్లు ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలతో, జిల్లాలో ఎక్కడ కూడా ఇండ్లు ఉన్న లబ్ధిదారులు ఇచ్చారు, లేని వారికి ఇవ్వలేదు, అన్న ఫిర్యాదు రాకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అధికారుల విచారణ అనంతరం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిర మహిళలకు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో పెండింగ్ ఉన్న వాటిని, గ్రామాల్లో లేని వారిని గ్రామాలకు పిలిపించి వారి వివరాలు సేకరించి సర్వే పూర్తయి ఎలా అధికారులు చూడాలన్నారు.జిల్లాలోని కొల్లూరు ,తెల్లాపూర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అంగన్వాడి కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసేలా జిల్లా వైద్యాధికారి, జిల్లా విద్యాధికారి, డిడబ్ల్యువోలు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు లబ్ధిదారులతో చర్చించి ఇందిరమ్మ ఇండ్ల కింద బదిలీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్





అధికారులకు సూచించారు. కొల్లూరు తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సొసైటీల ఏర్పాటు కోసం సహకార శాఖ అధికారులతో చర్యలు చేపట్టాలని అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు . డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్,హౌసింగ్ పీడీ. చలపతి, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కాంట్రాక్టులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకులు రమేష్ బీధూడి వాక్యాలు సరికదు

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్

వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు

పర్వతగిరి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో అనిల్ మాట్లాడుతూ. అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని రహదారులను ప్రియాంక గాంధీ బుగ్గల తీర్చిదిద్దుతాం, అని బిజెపి నేత వాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యాలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. బిజెపి నాయకులకు మహిళలను కించపరచడం అలవాటుగా మారిందని విమర్శించారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని దృఢత్వాన్ని ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయి

మాజీ మంత్రి వ్యవసాయ శాఖ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

కౌన్సిలర్ కంచె రవి

వనపర్తి ప్రతినిధి జనవరి 7 తెలుగు వెలుగు న్యూస్

వనపర్తి మెట్ పల్లి 6వ వార్డులో శివాజీ యూత్ నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.సంతబజార్,పాన్ గల్ టీంల మధ్య టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.కెప్టెన్ ముజీబ్ ఆనంద్ లను అభినందించిన గెలుపు ఓటములు స్ఫూర్తిగా తీసుకొని ఆడాలని అన్నారు.నిరంజన్ రెడ్డి ని కౌన్సిలర్ కంచె రవి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల.అశోక్,ఉంగ్లం తిరుమల్ ప్రేమ్ నాథ్ రెడ్డి స్టార్ రహీమ్ ఇమ్రాన్ చిట్యాల రాము జోహెబ్ హుస్సేన్ మహేశ్వర్ రెడ్డి,మాధవ్ రెడ్డి,ముని,అఖిలేందర్,నందిమల్ల.సుబ్బు ముద్దు సార్,తోట.శ్రీను మెట్టుపల్లి నాయకులు గట్టన్న, నరసింహ చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.







## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించిన

పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 07

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని మహదేవ్ పల్లి గ్రామ నివాసి పి సంగయ్య గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయినా 9.000 మరియు సిర్గాపూర్ మండల గ్రామ పంచాయతీ పరిధిలోని లొంక తాండ గ్రామానికి చెందిన రాథోడ్ జానకిరామ్ గారి చెక్కు 50.000 రూపాయల చెక్కులను డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు చెక్కును అందించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో వారితోపాటు గుండె రావు పాటిల్ మాజీ సర్పంచ్, శంకరయ్య స్వామి హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు



## ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.

కొడిమ్యాల ఎస్సై సందీప్.

కొడిమ్యాల:జనవరి07(తెలుగు వెలుగు).

కొడిమ్యాల ఎస్సై సందీప్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున ట్రాఫిక్ నియమలపై అవగాహన కార్యక్రమం ప్రిన్సిపల్ బి.లావణ్య అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం విద్యార్థులతో కొద్దిసేపు వాలీబాల్ క్రీడలు అడి వారిని ప్రోత్సహించారు.విద్యావకాశాలు, ఉద్యోగ అవకాశాల పై యువకులకు తెలియ చెప్పారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సౌందర్య ఉపాధ్యాయులు,పిడి అనూప్,విద్యార్థులు పాల్గొన్నారు.





## బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద నిర్మాణంలో ఉన్న మల్టి లెవెల్ పార్కింగ్ భవనాన్ని

# వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించిన

### మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**సనత్ నగర్ ( తెలుగు వెలుగు ప్రతినిధి) జనవరి 7**

ప్రజల అవసరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనుల పూర్తికి ప్రభుత్వం పై వత్తిడి తీసుకొస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద నిర్మాణంలో ఉన్న మల్టి లెవెల్ పార్కింగ్ భవనాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ముందుగా బల్కంపేట అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మల్టి లెవెల్ పార్కింగ్ భవనం మొత్తం తిరిగి పరిశీలించారు. పనులు అసంపూర్తిగా ఉండటం పట్ల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను కూడా త్వరగా పూర్తి చేసే విధంగా త్వరలోనే ఒక సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ దేవాలయాలలో ఒకటిగా అభివృద్ధి చెందిన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ వస్తుందని చెప్పారు. అమ్మవారి దర్శనం, మొక్కులు తీర్చుకోవడానికి ఒక్క హైదరాబాద్, సికింద్రాబాద్ ల నుండే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు వస్తారని వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రధానంగా ఆలయం వద్ద వాహనాల పార్కింగ్ కు సరైన స్థలం లేకపోవడం వలన భక్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని సమస్యను పరిష్కరించాలనే ఆలోచనతో మల్టి లెవెల్ పార్కింగ్ నిర్మాణం కోసం 5 కోట్ల రూపాయలను మంజూరు చేయించినట్లు చెప్పారు. సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్ ఆ పైన మరో మూడు అంతస్తులతో భవన నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో సెల్లార్ లో కార్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ లో టూ వీలర్స్ పార్కింగ్, పస్ట్ ఫ్లోర్ లో కార్ పార్కింగ్, సెకండ్ ఫ్లోర్ లో 2 రూమ్స్, 2 డార్మిటరీ లు, థర్డ్ ఫ్లోర్ లో ఫంక్షన్ హాల్, కిచెన్, డైనింగ్ హాల్ ఉండేలా డిజైన్ చేసినట్లు వివరించారు. కాగా అధికారుల మధ్య సమన్వయ లోపం, ప్రభుత్వం మారడం వంటి కారణాలతో నిధులు విడుదల కాక పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రజల అవసరాలను దృషిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి పనులను గత ప్రభుత్వం మంజూరు చేయగా వాటిలో కొన్ని పనులు చేపట్టామని అన్నారు. వాటిలో మల్టి లెవెల్ పార్కింగ్ భవనం, ఎస్ ఆర్ నగర్ కమిటీ హాల్ కూడా ఉన్నాయని చెప్పారు. వాటిలో ఎస్ ఆర్ నగర్ కమిటీ హాల్ పనులను తమ ప్రభుత్వ హయాంలో 90 శాతం మేర పూర్తయ్యాయని, నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వలన పనులు నిలిచిపోయాయని అన్నారు. ఫతే నగర్ ఫ్లై ఓవర్ వంతెన విస్తరణ, సనత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతం నుండి అండర్ పాస్ నిర్మాణం కోసం 100 కోట్ల రూపాయలను గత ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ ఆ పనులను ప్రస్తుత ప్రభుత్వం నేటి వరకు ప్రారంభించలేదన్నారు. ఇవే కాకుండా నియోజకవర్గ పరిధిలో అన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా ప్రభుత్వం పై వత్తిడి తీసుకొస్తానని అన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రిని కలుస్తానని వెల్లడించారు. ఎమ్మెల్యే వెంట ఆలయ చైర్మన్ సాయిబాబా, ఈ ఓ కృష్ణ, జిహెచ్ఎంసి ఈ ఈ వెంకటేశ్వర్లు, డి ఈ వాసుదేవరెడ్డి, దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం డి ఈ శర్మ, వాటర్ వర్క్స్ డి జి ఎం విశాల్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అద్యక్షుడు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ కుమార్, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, కూతురు నర్సింహ, గోపిలాల్ చౌహాన్, శేఖర్, రాం నివాస్ బన్సాల్, పియూష్ గుప్తా, బలరాం, వనం శ్రీనివాస్, హరిసింగ్ తదితరులు ఉన్నారు.





# పొంగులేటి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## కోరం కనకయ్య మేకల మల్లిబాబు యాదవ్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని వారి క్యాంప్ ఆఫీస్ లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి, ఖమ్మం జిల్లాలోని యాదవుల సమస్యలపై వివరించగా సానుకూలంగా పొంగులేటి స్పందించి ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ హయాంలో ఈ విధంగా అయితే 6 గ్యారంటీల పథకాల అమలు జరుగుతూ ఉన్నదో, బడుగు బలహీన వర్గాల సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధికి కట్టుబడి ఉన్నదో, కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉండిన యాదవుల సమస్యలను ఇప్పటికే గుర్తించామని, తప్పకుండా, త్వరలో అందరికీ న్యాయం చేకూర్చే విధానం ప్రకటిస్తామని హామీ ఇచ్చారని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ ఫతే మహమ్మద్, బానోత్ చింతు, మూల మధుకర్ రెడ్డి, చేపల శ్రీను, కంబాల ముసలయ్య, రాసాల నాగేశ్వర్రావు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఈనాడు స్పోర్ట్స్ లీగ్ లో సత్తా చాటిన కొడిమ్యాల కాలేజి విద్యార్థులు.

**కొడిమ్యాల:జనవరి07(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈనాడు దినపత్రిక ఆధ్వర్యంలో కరీంనగర్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో సోమవారం రోజున జరిగిన ఈనాడు స్పోర్ట్స్ లీగ్ 2024 లో పాల్గొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 19 బాలికల విభాగం100 మీటర్ల పరుగు పందెంలో జి.రిషిక (సిఈసి)మొదటి స్థానంలో, ఏ.లావణ్య(ఎంపిసి)రెండవ స్థానంలొ విజేతగా నిలిచారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు విద్యార్థినిలను శాలువాతో సన్మానం చేసి అభినందించారు.ఇంచార్జి పిడీ,అధ్యాపకులు బండ్ల భాస్కర్ ఇద్దరు విద్యార్థులు పోటీలో పాల్గొంటే ఇద్దరు విజయం సాధించారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,జయాపాల్, ప్రమోద్,బాలకృష్ణ రెడ్డి,జయశీల, నర్సయ్య,అనిల్,తిరుపతి, సుమన్,ప్రవీణ్,దీక్షిత లు పాల్గొన్నారు.



# హర్షం వ్యక్తం చేసిన లింగారం తండా రైతులు

**తెలుగు వెలుగు కూసుమంచి**

మంత్రివర్యులు పుల్లటి శ్రీనివాస్ రెడ్డి గారికి హర్షం వ్యక్తం చేస్తున్న లింగారం తండా రైతులు లింగారం తండాకు100 కే వి ట్రాన్స్ఫార్మర్ ను సాంక్షన్ చేయగా ఈరోజు అధికారులు వచ్చి ఫార్మర్ బిగించడం జరిగినది సహకరించిన ఖమ్మం ఆఫీస్ సహాయకులు దయాకర్ రెడ్డి గారు కూసుమంచి క్యాంపు ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డిగారు ఏ డి ఏ కొక్య గారు ఏ ఈ అశోక్ గారు నాగేంద్ర గారు హెల్పర్ హట్యా గారు రైతులు బానోత్ రవి, మాత్రు, రెడ్డి, మను, భద్రు, రాజా, చంద్రు, జబర్, రాము, శంకర్, మంగు, మాల్సూర్ పాల్గొన్నారు











# కెటిఆర్‌కు ఇడి మరోమారు నోటీసులు

## 16న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్,జనవరి7తెలుగు వెలుగు:**



ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈడీ ఎదుట కేటీఆర్ మంగళవారమే హాజరు కావాల్సి ఉంది. అయితే, ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు.అయితే ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ క్రమంలో ఈడీ తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసి 16న విచారణకు రావాలని కేటీఆర్‌ను ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందీనగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆత్మీయ సమ్మేళనం

**కొడిమ్యాల:జనవరి07(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలో విఎన్ఆర్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా మంగళవారం రోజున కొడిమ్యాల మండల వివిధ గ్రామాల పట్టభద్రులు,అభిమానులు150 బైక్ లతో పూడూరు నుండి ప్రధానదారి మీదుగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పూడూరు గ్రామం నుండి బైకు నడుపుతూ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.పూడూర్ గ్రామం నుండి చెప్యాల ఎక్స్ రోడ్ వద్ద చెప్యాల కుల సంఘాల సభ్యులు,అభిమానులు నరేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. కొడిమ్యాల ప్రధాన రహదారి వెంట పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో వచ్చి కొడిమ్యాల బస్టాండ్ చౌరస్తా లోని డా.బి.ఆర్ అంబేద్కర్,స్వామి వివేకానంద,చత్రపతి శివాజీ, మహాత్మ గాంధీ,అలాగే చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి తదుపరి జస్టిస్ కుమారయ్య కళ్యాణ మండపంలో భారీ ఎత్తున సమావేశం జరిపారు.ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి ముందుగా సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వాలాన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అన్ని పార్టీలకతీతంగా నాయకులందరినీ, అన్నికులాల అధ్యక్షులను శాలువాలతో సన్మానించారు.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేను ఎమ్మెల్సీ గెలిచిన తర్వాత మండల కేంద్రానికి సంబంధించిన పనులను చేస్తానని కొడిమ్యాల మండలాన్ని దత్తత తీసుకుంటానని అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులకు 20% డిస్కౌంట్ ఇస్తానని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు 10% డిస్కౌంట్ ఇస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో 1983 సంవత్సరం నరేందర్ రెడ్డి స్నేహితులు, గ్రాడ్యుయేట్ విద్యార్థులు,వివిధ కుల సంఘాల సభ్యులు, పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## వెయ్యి గొంతులు లక్షా డప్పుల మహా ప్రదర్శన ను

# విజయవంతం చేయండి

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు, మరియు కోళ్ళ శివ మాదిగ %వీ=ూా% జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి గారి సమన్వయం లో సదాశివపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఫిబ్రవరి 7 నా వెయ్యి గొంతులు లక్షా డప్పుల మహా ప్రదర్శన విజయవంతనికై పిలుపునివ్వడం జరిగింది అలాగే %వీ=ూా% నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో:పెద్ద గీత మాదిగ ,%వీమీ% రాష్ట్ర నాయకురాలు,గందగల్ల వీరయ్య మాదిగ,%మీ=ూ% గౌ జిల్లా అధ్యక్షులు,కవీత మాదిగ %వీమీ% జిల్లా అధ్యక్షురాలు,కుమ్మరి పల్లవి మహాజన్,%వీమీ% జిల్లా అధ్యక్షురాలు,ఆంజనేయులు మాదిగ,%వీ=ూా% జిల్లా ఉపాధ్యక్షులు,మెల్లి నవీన్ మాదిగ,%వీ=ూా% జిన్నారం మండల ఇంచార్జ్,జుర్కి నవీన్ మాదిగ,%వీ=ూా% సిర్గపూర్ మండల కన్వీనర్,%వీ=ూా% కార్యకర్తలు, మాదిగ యువకులు పాల్గొన్నారు.%వీ=ూా% సదాశివపేట నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది ,మండల అధ్యక్షుడు కోలుకుందే మెహన్ మాదిగ, అధికార ప్రతినిధి రాజు మాదిగ, ఉపాధ్యక్షులు గా బాబు మాదిగ, మల్లేష్ మాదిగ, కార్యదర్శి గా కోల్కూరి కూమార్ మాదిగ, సలహాదారులుగా ఎర్పుల యాదయ్య మాదిగ, సిద్దాపురం ఆంజనేయులు మాదిగ,అలాగే %మీ=ఖీ%మాదిగ విద్యార్థి సమైక్య మండల అధ్యక్షులు గా ఎర్పుల రంజిత్ మాదిగ ను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలం లోని %వీ=ూా% కార్యకర్తలు మాదిగ యువకులు పాల్గొన్నారు సామాజిక ఉద్యమా నమాస్కారలతో......మీ..మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ %వీ=ూా% జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి.





# పోలీసుల అదుపులో ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి

**పులివెందుల,జనవరి7తెలుగు వెలుగు:**

కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డిని పులివెందులలోని ఆయన నివాసంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైకోర్టు ముందస్తు బెయిల్ తిరస్కరించడంతో పులివెందులలోని అతని ఇంటికి వెళ్లిన పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వైకాపా సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డితో అసభ్యకర పోస్టులు పెట్టించారని రాఘవరెడ్డిపై అభియోగాలు ఉన్నాయి. నవంబరు 8న నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులో రాఘవరెడ్డి 20వ నిందితుడిగా ఉన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ వ్యవహరిస్తున్నారు. రాఘవరెడ్డిని పోలీసులు అరెస్టు చేస్తారనే ప్రచారంతో వైకాపా కార్యకర్తలు భారీగా పులివెందుల పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.





# ఫార్ములా ఈ కార్ రేసు కేసు కీలక మలుపు

### సుప్రీంలో ప్రభుత్వం కేవియట్ పిటిషన్

### కెటిఆర్‌కు ముందే పిటిషన్ దాఖలు చేయడంతో ఖంగు

**హైదరాబాద్,జనవరి7తెలుగు వెలుగు:**

ఫార్ములా ఈ కార్ రేసు కేసు కీలక మలుపు తిరిగింది. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం కెవియేట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ కేసులో ఒకవేళ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని సుప్రీంకోర్టును రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు గానే ఆశ్రయించింది. ఫార్ములా?ఈ కార్ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ వాదనలతో న్యాయస్థానం ఏకీభవించింది. అరెస్ట్ చేయొద్దంటూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులును కూడా హైకోర్టు ఎత్తివేసింది. ఏసీబీ దర్యాప్తులో తాము జోక్యం చేసుకోలేమని కేటీఆర్ తరపు న్యాయవాదికి హైకోర్టు స్పష్టం చేసింది. చట్ట ప్రకారం నడుచుకోవాలని సూచించింది. అందరికి 'రూల్ ఆఫ్ లా' వర్తిస్తుందని కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేసిన సందర్భంగా తెలంగాణ హైకోర్టు గుర్తుచేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ కోసం రూ.55 కోట్లు విదేశీ కంపెనీలకు చెల్లించారు. అయితే అప్పట్లో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ నిధులను విదేశీ సంస్థలకు మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు లేఖ రాసింది. ఏసీబీకి కూడా మున్సిపల్ శాఖ ఫిర్యాదు చేసింది. ఏసీబీ రంగంలోకి దిగి విచారణ జరిపింది. ఫార్ములా ఈ రేస్ కోసం జరిగిన బ్యాంక్ లావాదేవీలపై ఏసీబీ ఆరా తీసింది. హెచ్ఎండీఏ నుంచి ట్రాన్స్‌ఫర్ అయిన నిధులు.. ఏ అకౌంట్స్?లోకి చేరాయనేది కూడా గుర్తించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలోనే డబ్బులు ట్రాన్స్?ఫర్ అయినట్లు తేల్చింది. ఈసీ నుంచి అనుమతులు తీసుకోకుండా నిబంధనలు అతిక్రమించారని తేలింది. 2023 అక్టోబర్ 3, 11వ తేదీల్లో హెచ్ఎండీఏ బోర్డు అకౌంట్ నుంచి రూ.45.71 కోట్లు లండన్‌లోని ఫార్ములా?ఈ ఆపరేషన్స్‌కు తరలించారు. ఇందుకు గాను ఆర్బీఐ రూల్స్ పాటించనందున హెచ్ఎండీఏ రూ.8 కోట్లను ఐటీ శాఖకు పెనాల్టీగా చెల్లించాల్సి వచ్చింది. ఫెడరేషన్ ఆఫ్ స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఇండియా(ఎఫ్ఐఏ)కు రూ.1.10 కోట్లు చెల్లించారు. ఇలా మొత్తం రూ.54.89 కోట్లు మున్సిపల్ నిధులను అప్పటి మంత్రి కేటీఆర్ దుర్వినియోగం చేశారని ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది.



# వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో ఊరట

### బెయిల్ పిటిషన్ విచారణ 20కి వాయిదా

**అమరావతి,జనవరి7తెలుగు వెలుగు:**



ఏపీలో సంచలనం సృష్టించిన బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో కాస్త ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి పేర్నినాని వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను ఈనెల 20కి ధర్మాసనం వాయిదా వేసింది. అప్పటి వరకు తొందరపాటు చర్యలు వద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రేషన్ బియ్యం అమ్ముకున్న ఘటనలో ఏ6గా పేర్నినాని ఉండగా, ఏ1గా పేర్నినాని సతీమణి జయసుధ ఉన్నారు. గోడౌన్ మొత్తం కూడా జయసుధ పేరుమీద ఉండటంతో మొదటి నుంచి ఈ కేసులో జయసుధ ఉన్నారు. అయితే ఏ6గా పేర్నినాని చేర్చారు పోలీసులు. ఈ విషయం తెలిసిన వెంటనే పేర్నినాని హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. నిన్న ఈ కేసుపై విచారణ జరుగగా.. నేటికి వాయిదా వేసింది హైకోర్టు. ఈరోజు మరోసారి పేర్నినాని పిటిషన్‌పై హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం.. జనవరి 20 (సోమవారం) వరకు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

# కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

### నిర్మాత దిల్‌రాజ్‌తో కలసి ఆస్పత్రికి రాక

**హైదరాబాద్,జనవరి7తెలుగు వెలుగు:**

సినీ నటుడు అల్లు అర్జున్ సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజుతో కలిసి లోపలికి వెళ్లారు. సుమారు 20 నిమిషాల పాటు ఆస్పత్రిలో ఉన్న అల్లు అర్జున్.. వైద్యులతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలుడి తండ్రి భాస్కర్‌తోనూ మాట్లాడారు. మరోవైపు ఆస్పత్రి వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు నమోదైన నేపథ్యంలో పరామర్శకు వెళ్లొద్దని లీగల్ టీమ్ చెప్పడంతో శ్రీతేజ్ వద్దకు రాలేదని ఇటీవల అల్లు అర్జున్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. తాజాగా పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించారు. గత నెల 4న 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం ఆ బాలుడిని కిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రేవతి కుటుంబానికి అల్లు అర్జున్‌తో పాటు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు సుకుమార్ ఆర్థికసాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.కోటి, పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షల చెక్కులను ఇటీవల దిల్ రాజు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.



# కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

### జననాయకుడు పోర్టల్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ

### ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు

**కుప్పం,జనవరి7తెలుగు వెలుగు:**



మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాలతో సమానంగా.. అవసరమైతే మిన్నగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కుప్పంలోని తెదేపా కార్యాలయంలో 'జననాయకుడు' పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు, ఫిర్యాదులు రిజిస్టర్ చేసేలా ఈ పోర్టల్‌లో ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఫిర్యాదుల స్వీకరణకు 'జననాయకుడు' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రజలతో పాటు తెదేపా నేతలు, కార్యకర్తలు తమ ఫిర్యాదులు, సమస్యలను నమోదు చేయవచ్చు. వాట్సప్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చు. వాటిని పోర్టల్‌లో నమోదు చేసి విశ్లేషించి పరిష్కారం చూపుతాం. స్థానిక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం విషయంలో నాపై ప్రత్యేక బాధ్యత ఉంది. ఇక్కడి ప్రజలు వరుసగా 8 సార్లు గెలిపించారు. సీఎంగా ఉన్నందున అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఏ అర్జీ వచ్చినా నిర్దిష్ట సమయంలో పరిష్కార మార్గం చూపిస్తాం. ఇది వినూత్న ప్రయోగం' అని చంద్రబాబు అన్నారు. స్వర్ణ కుప్పంలో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం ఐపీ తంబిగాని పల్లి, తంబి గానిపల్లి గ్రామంలో 41.22 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. మదర్ డెయిరీ ఫ్రూట్ విజిటబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.105.10 కోట్ల వ్యవయంతో ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. 4800 మందికి ఉపాధి దిశగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఫ్రూట్ పల్ప్ (మామిడి, టమోటా) తయారీ ద్వారా 50 వేల మంది రైతులకు ప్రయోజనం పొందేలా చర్యలు చేపడుతున్నట్లు మదర్ డైరీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ జయ తీర్థ చారి.. సీఎంకు వివరించారు. అలాగే శాంతిపురం మండలం ఐపీ తంబి గానిపల్లి, తంబి గానిపల్లి గ్రామం వద్ద 40 ఎకరాలలో ఏసీఐఐసీ ద్వారా శ్రీజ ప్రొడ్యూసర్ కంపెనీ (పాల పొడి తయారీ)కి భూమిని కేటాయించారు. దాదాపు రూ.233 కోట్లతో 4000 మందికి ఉపాధి కల్పించే విధంగా ఈ ప్రాజెక్టను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే లక్ష మంది మహిళా రైతుల భాగస్వామ్యంగా ఉన్నారని ముఖ్యమంత్రికి సీఈఓ తిమ్మప్ప, చైర్మన్ శ్రీదేవి వివరించారు. ఒకే రోజు 200 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల క్యాటిల్ ఫీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. కుప్పం మున్సిపాలిటీలో అర్బన్ ప్రాజెక్టుల నిర్వహణ, అధికారుల అతిథి గృహాల నిర్మాణం కోసం సమీకృత కాంప్లెక్స్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యవయంతో కమాండ్ కంట్రోల్ రూమ్ (2 అంతస్తులు) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీకే పల్లి పార్కుల అభివృద్ధి, సుందరీకరణ, కుప్పం ఏరియా అభివృద్ధిలో రోడ్డు జంక్షన్లు, వీధి దీపాలను ప్రత్యేక గ్రాంట్లతో రూ.60.20 కోట్ల అంచనా వ్యయంతో కుప్పంలో ఏర్పాటు చేశారు. అలాగే రూ. 110.21 కోట్లతో కుప్పం నియోజకవర్గంలోని 451 డ్రైనేజీ వర్కులను, జీఎస్ హెచ్11- ఎస్‌డీపీ నిధుల ద్వారా చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేశారు.

# పెండింగ్‌లో ఆరోగ్యశ్రీ బిల్లులు

### నెట్‌వర్క్ ఆస్పత్రులకు 3వేల కోట్ల బకాయిలు

### పేదవారికి వైద్యం అందకుండా చేస్తోన్న కూటమి ప్రభుత్వం

### మాజీ మంత్రి విడదల రజని తీవ్ర వ్యాఖ్యలు

**విజయవాడ,జనవరి7 తెలుగు వెలుగు:**



ఆరోగ్య ప్రదేశ్‌ను ఇప్పుడు అనారోగ్య ప్రదేశ్‌గా మార్చేశారని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి విడదల రజని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నెట్ వర్క్ హాస్పిటల్స్‌కు మూడువేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.. నెట్ వర్క్ హాస్పిటల్స్ వైద్యాన్ని నిలిపివేసిన పరిస్థితి నెలకొందని రజని తెలిపారు. పేద వారికి అనారోగ్యం వస్తే ఎక్కడికి వెళ్ళాలి.. ఈ ప్రభుత్వం స్పందించాలని అన్నారు. పేద వాడికి కార్పొరేట్ వైద్యం అందాలని ఆశయంతో.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకంను ప్రారంభించారని తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ పరిధి పెంచాం.. ఐదు లక్షల నుండి 25 లక్షలకు ఆరోగ్యశ్రీ పరిధిని పెంచామని చెప్పారు. ఒక సీఎంకి ఏ స్థాయి వైద్యం అందుతుందో.. అదే వైద్యం పేదలకు అందాలన్నది వైఎస్ కుటుంబ లక్ష్యం అని విడదల రజని తెలిపారు. పేద వారికి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా.. గత ప్రభుత్వంలో ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించామన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను ఈరోజు అనారోగ్య ప్రదేశ్‌గా మార్చేస్తున్నారని విమర్శించారు. కొవిడ్ లాంటి వ్యాధి దాడి చేసినా.. వైఎస్ జగన్ ప్రభుత్వం వెనకడుగు వేయలేదని చెప్పారు. కొవిడ్‌ను కూడా ఆరోగ్యశ్రీ పథకంలోకి తీసుకు వచ్చామన్నారు. 2014 నుండి 19 వరకు అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.5100 కోట్లు ఖర్చు చేసింది.. 2019 నుండి 24 వరకు వైసీపీ ప్రభుత్వం 13,500 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే నెట్ వర్క్ హాస్పిటల్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య శ్రీ నిర్వహణ కూడా థర్డ్ పార్టీకి అప్పగించాలని చూస్తున్నారు.. ప్రైవేటు ఇన్స్యూరెన్స్ కంపెనీలకు ఆరోగ్య శ్రీ ట్రస్ట్ నిర్వహణ అప్పగిస్తే పేద ప్రజలు ఎక్కడికి వెళ్ళాలని విడదల రజని ప్రశ్నించారు. నిబంధనల పేరుతో పేద ప్రజలను కార్పొరేట్ వైద్యానికి దూరం చేస్తారా..అని విడదల రజని ప్రశ్నించారు. ప్రతి పేదవాడికి ఆరోగ్య భద్రత కల్పించేది ఆరోగ్య శ్రీ పథకం.. అలాంటి ఆరోగ్య శ్రీని థర్డ్ పార్టీ ఊబిలోకి లాగవద్దని సూచించారు. ఆరోగ్య శ్రీని వ్యాపారం చేయవద్దు.. ఇలాంటి చర్యలను వైసీపీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఆరోగ్య ఆసరా ఉసే లేదన్నారు. ఉన్న మెకానిజంని పక్కన పెట్టి.. హైబ్రిడ్ మెకానిజం అని పక్క చూపులు చూడటం ఎందుకు అని విమర్శించారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్యం నిధులు ఖర్చు చేస్తే.. ఇప్పటి ప్రభుత్వం ఆ బిల్లులు చెల్లించారా అని అన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పడగానే.. ఆరోగ్య శ్రీ పాత బకాయిలు రూ.632 కోట్లు జగనన్న ప్రభుత్వం కట్టిందని విడదల రజని చెప్పారు.

# సంక్రాంతి రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు

### రానూపోనూ బుక్ చేసుకుంటే పదిశాతం రాయితీ

### ఎపిఎస్ ఆర్టీసి ప్రకటన

**అమరావతి,జనవరి7తెలుగు వెలుగు:**

సంక్రాంతి పండగ దృష్ట్యా అదనపు బస్సులు నడపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏపీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది. తెలంగాణ సహా ఇతర రాష్ట్రాలకు బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ ఎండీ ప్రకటించారు. జనవరి 8 నుంచి మొదలు 13 వరకూ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి పలుచోట్లకు 2,153 బస్సులు, బెంగళూరు నుంచి 375, విజయవాడ నుంచి 300 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు చెప్పారు. తిరుగు ప్రయాణానికి ఈ నెల 16 నుంచి 20 వరకు 3,200 ప్రత్యేక బస్సులను నడపనున్నామని ఎండీ పేర్కొన్నారు. ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు ఛార్జీలుండవని, సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తామన్నారు. ఒకేసారి రెండు వైపులా టికెట్లు బుక్ (చేసుకుంటే టికెట్ ధరపై 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ఎండీ తెలిపారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేయాలని.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.



# పడి లేస్తేనే విజయం సాధ్యం

### పాలిటెక్ ఫెస్ట్‌లో మంత్రి లోకేశ్

**విజయవాడ,జనవరి7తెలుగు వెలుగు:**

టెక్ ఫెస్ట్ ఇక్కడితో ఆగకూడదు.. జీవితంలో ఏదైనా సాధించడానికి ఎన్నిసార్లు పడినా లేచి నిలబడాలని మంత్రి నారా లోకేష్ తెలిపారు. క్రికెట్, కారు, బిర్యానీ తనకు నచ్చేవని అన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రోత్సాహంతో అద్భుతమైన ఐడియాలు ఇవాళ ఈ ఫెస్ట్‌లో చూశానన్నారు. గ్రామాల్లో కూడా అద్భుతమైన సాంకేతికత ఉందని చెప్పారు. మేడ్ ఇన్ ఇండియా అని ప్రధాని చెప్పిన మాట చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. లబ్బీపేటలోని ఎస్.ఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన పాలిటెక్ ఫెస్ట్ 2024-25 కార్యక్రమంలో విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన 24 స్టాల్స్‌ను లోకేష్ సందర్శించారు. ప్రతి స్టాల్ దగ్గర ప్రాజెక్టు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం.. విద్యార్థుల పరిజ్ఞానం అడిగి తెలుసుకుంటూనే వారికి సూచనలిచ్చారు. స్టాల్స్ పెట్టిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇచ్చారు. స్కిల్ డెవలప్మెంట్‌లో భాగంగా ఇలాంటి టెక్ ఫెస్ట్ లను మరింతగా ప్రోత్సహిస్తామని మంత్రి లోకేష్ నిర్వాహకులతో చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. 2018లో అప్పటి సీఎం చంద్రబాబు ఈ టెక్ ఫెస్ట్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ఒకొక్క జిల్లాకి ఒకొక్క ప్రాధాన్యత ఇచ్చాం.. రాష్ట్ర ప్రభుత్వంలోని అనేక శాఖల్లో పైలట్ ప్రాజెక్టులు చేసేలా విద్యార్థుల కోసం జీఓ తెస్తామని తెలిపారు. జీఏడీలో కచ్చితంగా టెక్నాలజీ వినియోగించేలా తాను మాట్లాడతానన్నారు. డేర్ టూ డ్రీమ్, స్ట్రైవ్ టూ అచ్చీవ్ అని చంద్రబాబు చెప్పేవారని మంత్రి లోకేష్ తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు

ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటాం

హైదరాబాద్ బ్రాండ్ కోసం కెటిఆర్ కష్టపడ్డారు

ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం

మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ



హైదరాబాద్,జనవరి7 తెలుగు వెలుగు:

కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్‌ని కూడా ఫార్ములా-ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు.కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ విచారణ మాత్రమే చేయమని హైకోర్టు చెప్పింది. విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నరు. కేటీఆర్‌పై పెట్టిన కేసు తుఫేల్ కేసు. కోర్టుల్లో నిలబడదు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే చేస్కోనివ్వండి. కోర్టులోనే తేల్చుకుంటాం. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్లం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది. గతంలో అరెస్టయి కేటీఆర్ వరంగల్ జైల్లో ఉన్నారు. గ్రీన్‌కోకి రూపాయి లబ్ధి చేయనప్పుడు వారు ఎందుకు మాకు తిరిగి డబ్బులు ఇస్తారు. అదే గ్రీన్‌కో కంపెనీ ఫార్ములా-ఈ రేసు నిర్వహణలో భారీగా నష్టపోయింది ఇలాంటి పరిస్థితుల్లో వారి నుంచి డబ్బులు వచ్చాయనడం అర్థరహితం' అని హరీశ్ రావు అన్నారు. న్యాయస్థానాలపై మాకు గౌరవం ఉంది. విచారణకు సహకరిస్తాం. ఇప్పటికే విచారణ కోసం కేటీఆర్ ఏసీబీ కార్యాలయానికి కూడా వెళ్లారు. ఈ నెల 9న విచారణకు హాజరవుతారు. కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి ప్రజల దృష్టి మరల్చారని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. రైతు భరోసాను రూ.15వేల నుంచి రూ.12వేలకు తగ్గించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే ఆయనపై కేసులు పెడుతున్నారు. ఇంకా చాలా మంది నేతలపై రేవంత్ రెడ్డి కేసులు పెడుతారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలు, అక్రమ కేసులకు భయపడేది లేదు. అరెస్టులు మాకు కొత్త కాదు. దీనిపై న్యాయవాదుల సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడుతాం. హైకోర్టు తీర్పు కాపీ పూర్తిగా పరిశీలించాక నిర్ణయం తీసుకుంటాం. ఈ కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికొస్తారు‘ అని హరీశ్ రావు వెల్లడించారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో రూపాయి అవినీతి కూడా జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం చేయాలని కేటీఆర్ ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# కేబినేట్ అనుమతులు లేకుండా భారీగా నగదు బదిలీ

ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ఎలా చేశారు

విదేశీ సంస్థకు నేరుగా నగదు తరలింపుపై హైకోర్టు విస్మయం

ఈ లావాదేవీలపై లోతుగా విచరణ జరగాల్సిందే

క్వాష్ పిటిషన్ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు

గ్రీన్‌కో సంస్థలపై ఎసిబి దాడులతో కూపీ లాగే యత్నాలు




హైదరాబాద్,జనవరి7 తెలుగు వెలుగు:

ఫార్ములా ఈ కార్ రేసు కేసులో వేగంగా పరిణామాలు మారుతున్నాయి. హైకోర్టు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెలువడిన వెంటనే, ఏసీబీ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో కీలకంగా వ్యవహరిస్తున్న గ్రీన్‌కో సంస్థ , దాని అనుబంధ సంస్థల కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్, మచిలీపట్నం కార్యాలయాల్లో సోదాలు సాగాయి. నిందితుల ఇళ్లపై సోదాలు చేపట్టేందుకు కోర్టు నుండి సెర్చ్ వారెంట్‌ను కూడా పొందింది. అయితే.. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆర్డర్ కాపీ సిద్ధమైంది. ఈ ఆర్డర్ కాపీలో జడ్జి లక్ష్మణ్ సంచలన అంశాలు ప్రస్తావించారు. హెచ్‌ఎండిఎ పరిధికి మించి డబ్బు బదిలీ జరిగిందని హైకోర్టు వెల్లడించింది.. కేబినెట్ ఆమోదం లేని లావాదేవీలపై విచారణ జరగాలని హైకోర్టు సూచించింది. కేటీఆర్ ఆదేశాలతోనే చెల్లింపులు జరిగాయని అంటున్నారని, చెల్లింపులతో ఎవరు లబ్ధి పొందారో తెలియాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు తగిన సమయం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుపై ఏసీబీ ఆధారాలు సేకరించాలని, ఫార్ములా ఈ-రేస్ కేసులో మేం ఇప్పడే జోక్యం చేసుకోమని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. ఈ-రేస్ వ్యవహారంలో ఏం జరిగిందో దర్యాప్తులో తేలుతుందని, ఈ తీర్పు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌కు మాత్రమే వర్తిస్తుందని హైకోర్టు వెల్లడించింది.ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ‘అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. హెచ్‌ఎండీఏ ఖాతాలోని డబ్బును నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ఖజానాకు నష్టం చేకూర్చి ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలకు లబ్ధి చేకూర్చారని అభియోగాలున్నాయి. ఆరోపణల మేరకు ఏసీబీ అధికారులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పురపాలక మంత్రిగా ఉన్న కేటీఆర్ హెచ్‌ఎండీఏ నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులకు మంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి బాధ్యుడిగా ఉండాలి. ఉత్తమ పరిపాలన అందించే బాధ్యత మంత్రులపైనే ఉంటుంది‘ అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఉత్తర్వులను హైకోర్టు ఉదహరించింది. కాగా.. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం వేగంగా పరిణామాలు మారిపోయాయి. హైకోర్టు తీర్పుపై ఓవైపు బీఆర్ఎస్ వర్గాల్లో ఆందోళన నెలకొంది. హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో కేటీఆర్ ఉన్నట్లు సమాచారం. మరోవైపు సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటీషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించినప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీం కోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 16న విచారణకు రావాల్సిందిగా ఈడీ నోటీసుల్లో పేర్కొంది. ఈ క్రమంలో ఈడీ విచారణకు కేటీఆర్ హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ నెలకొంది. అటు హైకోర్టు తీర్పు తర్వాత ఏసీబీ అధికారులు సమావేశమయ్యారు. తీర్పు నేపథ్యంలో తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధికారులు చర్చించారు. సర్చ్ వారెంట్ కోసం కోర్టు నుంచి ఏసీబీ అనుమతి పొందింది. కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిపై సోదాలకు కోర్టు సర్చ్ వారెంట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏ క్షణంలోనైనా కేటీఆర్ ఇంటికి ఏసీబీ అధికారులు చేరుకోనున్నారు.

# పశ్చిమలో సంక్రాంతి సందడి

పండగకు ముందే కాలు దువ్వుతున్న కోళ్లు

ఏలూరు,జనవరి7తెలుగు వెలుగు:

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో సంక్రాంతి సందడి నెలకొంది. పండగకు ముందే పందెంరాయుళ్లు కాలుదువ్వుతున్నారు. సంక్రాంతికి ముందే గుట్టుగా పందేలు నిర్వహిస్తున్నారు. హడావుడి లేకుండా..రాత్రి వేళల్లో పందేలు వేస్తున్నారు. కట్టడి చేయాల్సిన పోలీసులు ఆ వైపు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం, ఆకివీడు, కామవరపుకోట, కలిదిండి, దెందులూరు, పెదవేగి తదితర మండలాల నుంచి కోళ్లను భారీగా కొనుగోలు చేశారు. ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి సైతం పెద్ద ఎత్తున కోళ్లు గోదావరి జిల్లాల్లో కూత పెడుతున్నాయి. ఇప్పటికే దాదాపు చిన్నా పెద్ద అన్ని పందేల్లో కలిపి దాదాపు రూ.100 కోట్లు చేతులు మారాయని తెలుస్తోంది. పందేలపై ఆసక్తి ఉండి..ఆర్థికంగా బలంగా ఉన్న వారికి మాత్రమే నిర్వాహకులు సమాచారం ఇస్తున్నారు. బరులు ఏర్పాటు చేస్తున్నట్లు హడావుడి లేకుండా రాత్రి 7 గంటల తర్వాత ట్రాక్టర్లతో చదును చేసి, లైట్లు పెట్టి తెల్లారేలోగా కథ ముగించేస్తున్నారు. ఒకే ప్రాంతంలో తరచూ పందేలు వేయకుండా వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో రెండు నెలలుగా ఒక్కో వారం ఒక్కో మండలంలో పందేలు వేస్తున్నారు. సమాచారం ఇచ్చిన వారు మాత్రమే బరిలోకి వచ్చేలా గుర్తింపు కార్డులు ఇస్తున్నారు. వీడియోలు, ఫొటోలు తీయకుండా ముందుగానే ఫోన్లు తీసుకుంటున్నారు. తాజాగా ఉండి మండలం సీసలిలో భారీ ఎత్తున పందేలు వేశారు. ఒక్కో పందేనికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల చొప్పున రూ.50 లక్షలకు పైగా చేతులు మారాయని తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితం భీమవరం శివారులోని ఖాళీ స్థలాల్లో రాత్రంతా నిర్వహించారు. పందేలు నిర్వహించేవారిపై చర్యలు తీసుకుంటామని, బైండోవర్ చేసి నియంత్రిస్తామని ఏలూరు రేంజి డీఐజీ అశోక్‌కుమార్ తెలిపారు.



# బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన

ఏం జరుగుతుందనే ఆరా

హైదరాబాద్,జనవరి7తెలుగు వెలుగు:

హైకోర్టు కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. కేటీఆర్ అరెస్ట్‌పై స్టేను సైతం ఎత్తివేయడంతో టెన్షన్ పెరిగింది. దీంతో నంది నగర్ నివాసంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలతో కేటీఆర్ భేటీ అయ్యారు. మాజీ మంత్రి లీగల్ టీమ్స్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు. హై కోర్టు ఫుల్ బెంచ్‌కు వెళ్లాలా సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే దానిపై సమాలోచనలు చేస్తున్నారు. ఇప్పుడు ఏసీబీ ఏ నిర్ణయం తీసుకుంటుందనే దానిపై బీఆర్ఎస్‌లో ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ అరెస్ట్ చేస్తే ఇప్పటికిప్పుడు ఏమి చేయాలి అనే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఫార్ములా ఈ-రేసు కేసును అటు ఏసీబీ, ఇటు ఈడీ విచారిస్తున్నాయి. విచారణకు హాజరు కావాలని ఈడీ మాజీ మంత్రికి తెలిపింది. జనవరి 7న తమ ఎదుట హాజరుకావాలని ఈడీ ఇప్పటికే కేటీఆర్‌కు నోటీసు ఇచ్చింది. మంగళవారం తీర్పు వెలువరించనున్న నేపథ్యంలో తనకు సమయం ఇవ్వాలని ఈడీని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ మెయిల్ పంపారు. హైకోర్టుపై ఉన్న గౌరవంతో.. తీర్పు వచ్చేంత వరకు సమయం ఇవ్వాలని విన్నవించారు. అయితే కేటీఆర్ విజ్ఞప్తిపై ఈడీ అధికారులు స్పందించారు. విచారణకు మరో తేదీని ప్రకటిస్తామని వెల్లడించారు. తీర్పు వెలువడిన నేపథ్యంలో ఈడీ తదుపరి చర్యలపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి సోమవారం నోటీసులిచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

తలచకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు

ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి.,ధర్మపురి

హైదరాబాద్,జనవరి7తెలుగు వెలుగు:



బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని బిజెపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా తీసుకున్నారు. తాము తలచుకుంటే గాంధీభవన్ ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించాలనుకుంటోందా? పిల్లలు, వృద్ధులకు రాళ్ల తగిలితే పరిస్థితి ఏ విధంగా ఉండేదా తెలియదా? అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దన్నారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండించాల్సిందే. చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ కార్యకర్తలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ.. బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నానన్నారు. బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులను పంపించి దాడులు చేశారని, కార్యకర్తల తలలు పగలగొట్టారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వ ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. ఏం చెప్పాలని అనుకుంటున్నారు.. ఏమిటి ఈ సంస్కృతి.. రాష్ట్రానికి హోంమంత్రి లేరు.. సీఎం ఏం చెప్పాలని అనుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ దీనికి బాధ్యత వహించాలని, మహేష్ కుమార్ గౌడ్ వి చిల్లర చేష్టలు అని ఆయన ధ్వజమెత్తారు. దాడికి బాధ్యత వహించి మహేష్ కుమార్ గౌడ్ రాజీనామా చేయాలని, హోం మంత్రి సీఎం చేతుల్లో ఉంది ఆయన రాజీనామా చేస్తారా ? అని ఆయన దుయ్యబట్టారు. దీంతోపాటు.. ఫార్ములా ఈ రేసు కేసు గురించి మాట్లాడుతూ.. కేటీఆర్ అధికారుల ప్రమేయం ఉందని అంటున్నారని, అధికారులను కేటీఆర్ బెదిరించారన్నారు. కేటీఆర్ నిర్దోషి ఐతే నిలబడి ఎదుర్కోవాలని, వాస్తవాలను బయటపెట్టాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు మహేశ్వర్ రెడ్డి. ఈ పరిస్థితులపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ, ‘బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి దురదృష్టకరమైన ఘటన. ఇది కాంగ్రెస్ పార్టీ అసహనాన్ని, బీఆర్ఎస్ తరహా విధానాలను ప్రతిబింబిస్తోంది. మేము కూడా ప్రతిగా ఇలానే ప్రవర్తిస్తే, మీ జాతీయ నాయకులు ఎక్కడికి దాక్కుంటారో‘ అని ప్రశ్నించారు. అదే సమయంలో, తెలంగాణలో అవినీతి విషయాలపై ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ‘కేటీఆర్ ఎంతకాలం తప్పించుకుని తిరుగుతారు? చంచల్‌గూడ జైలుకు వెళ్లాలా లేక తీహార్ జైలుకు వెళ్లాలా అనేది కేటీఆర్ నిర్ణయించుకోవాలి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది. ప్రజల డబ్బును దోచుకుని కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. బీజేపీ మాత్రం తెలంగాణలో త్వరలో అధికారంలోకి వస్తుంది,‘ అని ధర్మపురి భరోసా వ్యక్తం చేశారు. తెలంగాణలో పాలనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలను విమర్శిస్తూ, బీజేపీ తన రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు.

# నెరవేరబోతున్న రైల్వేజోన్ కల

## గరికపాటిపై అభ్యంతరక ప్రచారాలు

### చట్టప్రకారం చర్యలు తప్పవని బృందం హెచ్చరిక

**హైదరాబాద్,జనవరి7తెలుగు వెలుగు:**



ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ఆయన బృందం స్పందించింది. కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న దుష్ప్రచారం ఆయన కుటుంబసభ్యులతో పాటు అభిమానులను కలత పెడుతోందని తెలిపింది. ఈ మేరకు గరికపాటి సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. 'ఇటీవల కొందరు వ్యక్తులు, కొన్ని యూట్యూబ్ ఛానళ్లు తప్పుడు ప్రచారంతో పరువు తీస్తున్నారు. గరికపాటిపై వారు చేసిన ఆరోపణలన్నీ నిరాధారం.. సత్యదూరం. వేర్వేరు ఘటనల్లో ఎవరెవరికో చెప్పని క్షమాపణలు చెప్పినట్లుగా పేర్కొంటూ ఆయన గౌరవానికి భంగం కలిగించేలా ప్రచారం చేస్తున్నారు. అంతటితో ఆగకుండా పారితోషికాలు, ఆస్తుల విషయంలో కూడా అసత్య ప్రచారం జరుగుతోంది. వీటన్నింటినీ మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ విషయంలో తప్పుడు ప్రచారం చేసిన యూట్యూబ్ ఛానళ్లు, సంస్థలపై క్రిమినల్, పరువు నష్టం కేసులు వేస్తాం. ఇకపై అలాంటి దుష్ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని పేర్కొన్నారు.

## గ్రీన్‌కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, జనవరి 7 తెలుగు వెలుగు:**

మాదాపూర్‌లోని గ్రీన్‌కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నది. మంగళవారం ఉదయం నుంచి ఈ సోదాలు కొనసాగుతున్నాయి. గ్రీన్‌కో అనుబంధ సంస్థ ఏస్ నెక్ట్స్ జెన్ కంపెనీ కార్యాలయాల్లోనూ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. రూ. 41 కోట్ల ఎన్నికల బాండ్ల కొనుగోలు వ్యవహారంలో అధికారులు ఆరా తీస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం, గన్నవరంలోని ఏస్ నెక్ట్స్ జెన్ కార్యాలయాలల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు.



## రాష్ట్రంలో గుండాయిజం నడుస్తుంది : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

### భూములు కోల్పోతున్న బాధితులకు పరామర్శ

మంచిర్యాల, జనవరి 7 తెలుగు వెలుగు: రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంచిర్యాలలో ప్రేమ్ సాగర్ రావు గుండాయిజం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని గుడిపేట, వేంపల్లి గ్రామ సరిహద్దులో సుమారు 276 ఎకరాలలో ఏర్పాటు చేయబో యే ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజల భూముల ను ఎలాంటి నోటిఫికేషన్లు, జీవోలు లేకుండా గుంజుకుంటున్నారని ఆరోపించారు. మంచిర్యాలలో మీడియాపై బహిరంగంగా స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు బెదిరింపులకు పాల్పడు తున్నాడు. కాంగ్రెస్ నాయకుల భూముల్లో ఇండస్ట్రియల్ పార్కు నిర్మించాలని సవాల్ విసిరారు. పేద దళిత వర్గాలకు చెందిన రైతుల భూముల్లో ఎలా ఇండస్ట్రియల్ పార్క్ నిర్మిస్తారని ప్రశ్నించారు. రేవంత్ పాలనలో ఎస్సీలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో దళితుల భూములు కబ్జా చేస్తే ఊరుకునేది లేదని, బాధితుల వెంట కేసీఆర్, కేటీఆర్ ఉన్నారని పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, స్థానిక నేతలు ఉన్నారు.



## ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల్లో విస్తృత ప్రచారం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి7తెలుగు వెలుగు:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సమాచార శాఖ క్షేత్ర స్థాయి ఉద్యోగులకు నూతన టెక్నాలజీతో కూడిన ఫోటో కెమెరాలను మంత్రి అందచేశారు. రాష్ట్రంలో జిల్లా, క్షేత్ర స్థాయి సిబ్బందికి నూతన కెమెరాలను అందచేయడం వలన ఎప్పటికప్పుడు కార్యక్రమ ఫోటో వార్తలు మీడియాకు సులువుగా అందించవచ్చునని కమిషనర్ డాక్టర్ హరీష్ తెలిపారు. అన్ని జిల్లా కార్యాలయాలకు, డివిజన్ స్థాయి సిబ్బందికి ఫోటో కెమెరాలను అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ ఫోటో కెమెరాలు సిబ్బందికి ప్రయోజనకరంగా ఉంటాయని కమీషనర్ పేరొన్నారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొనే ప్రతి కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది విరివిగా పాల్గొంటు ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నారని కమీషనర్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ డా.హరీష్, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.




### నేడు ప్రధాని మోడీ శంకుస్థాపన

**విశాఖపట్టణం,జనవరి7 తెలుగు వెలుగు:**

రైల్వే శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. ఏళ్లుగా ఊరిస్తున్న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటుకు కీలక ముందడుగు పడింది. విశాఖ కేంద్రంగా జోన్ కార్యాలయం నిర్మాణానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారు.వందేళ్ల చరిత్ర కలిగిన విశాఖ కేంద్రంగా వాల్తేర్ డివిజన్ తో కూడిన జోన్ ఏర్పాటు అనేది డిమాండ్. విభజన చట్టం 13వ షెడ్యూల్లో ఇచ్చిన హామీ మేరకు 2019 ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం దక్షిణకోస్తా రైల్వేజోన్ ప్రకటన చేసింది. ప్రస్తుతం ఉన్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతో కలిపి జోన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించింది. వాల్తేర్ డివిజన్ ను రెండు భాగాలుగా విభజించి విజయవాడ డివిజన్‌లో విలీనం చేయాలని.. మిగిలిన భాగాన్ని తూర్పు కోస్తా రైల్వేజోన్ పరిధిలోని రాయగడ కేంద్రం కొత్త డివిజన్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ పక్రియలో రాయగడ డివిజన్ రూపుదిద్దుకోగా వాల్తేర్ మనుగడ మీద క్లారిటీ లేదు. జోన్, డివిజన్ కొనసాగించడం ద్వారానే ఆశించిన ప్రయోజనాలు సాధ్యం అంటున్నాయి రైల్వే యూనియన్ లు. మొత్తంగా ఎట్టకేలకు రైల్వేజోన్ కల సాకారం అవుతుండగా.. ప్రధాని మోడీ చేతులు మీదుగా శంకుస్థాపన జరుగుతుండటం రాజకీయ వర్గాల ఆసక్తిని రెట్టింపు చేసింది. విశాఖలోని ముడసర్లోవ దగ్గర రైల్వేకు కేటాయించిన భూముల్లో జోనల్ హెడ్ క్వార్టర్ సముదాయం రూపుదిద్దుకోనుంది. ఇక్కడ రైల్వేశాఖకు 52 ఎకరాల స్థలం ఉండగా, సుమారు పదెకరాల్లో కొత్త భవనాలు వస్తాయి. 149 కోట్లతో 9 అంతస్తుల్లో భవనాలు నిర్మాణం కోసం టెండర్ల పక్రియను ప్రారంభించింది రైల్వేశాఖ. వాస్తవానికి దక్షిణ కోస్తా జోన్ పక్రియ వైసీపీ ప్రభుత్వ హయంలోనే ప్రారంభమైనప్పటికీ భూ కేటాయింపుల్లో జాప్యం జరిగిందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. ముడసర్లోవలో ప్రతిపాదించిన భూములు రిజర్వాయర్ క్యాచ్ మెంట్ ఏరియాకు దగ్గరగా వుండటం, సాగు చేసుకుంటున్న రైతుల నుంచి అభ్యంతరాలు రావడం కారణం. కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత జోన్ భూములపై వున్న అడ్డంకులను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. చినగదిలి మండలం ముడసర్లోవలో 52.22 ఎకరాలు కేటాయించింది. గత ఆగస్టులో ఆ భూమిని రైల్వేకు అప్పగిస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చింది. మ్యుటేషన్ ద్వారా రైల్వేశాఖకు భూమి ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డుల్లోనూ నమోదైంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రైల్వేజోన్ మైల్ స్టోన్ అవుతుందని ప్రభుత్వం చెబుతోంది.. రైల్వే జోన్ కోసం భూముల కేటాయింపులో జాప్యం కారణం అవ్వడం పై అధికార, విపక్షాల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. గత ఏడాది జనవరిలోనే తమ ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిందని.. అదే భూముల్లో జోనల్ కార్యాలయం నిర్మాణం చేస్తూ విమర్శలు చేయడం కరెక్ట్ కాదంటోంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఈ వ్యవహారం పక్కన పెడితే.. తూర్పు కోస్తా రైల్వే జోన్ లో వాల్తేర్ డివిజన్ ప్రస్థానంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



## విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రీషియన్ మృతి

**జయశంకర్ భూపాలపల్లి, జనవరి 7 తెలుగు వెలుగు:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన కొత్తపల్లి (ఎస్ ఎం) గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివారలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నాలుక రవి (50) అనే ఎలక్ట్రీషియన్ కరెంటు మోటార్ రిపేరు చేస్తూ విద్యుత్ షాక్‌తో మంగళవారం ఉదయం మృతి చెందాడు. గ్రామంలో మొరంచ వాగు వద్ద ఓ రైతు కరెంటు మోటార్ చెడిపోవడంతో రిపేరు చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, రవి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలో ఖాళీలు

### 65 ఐ.టి, రెండు పీఆర్‌ఓ ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్,జనవరి7తెలుగు వెలుగు:**

తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో 65 ఐ.టి. ఇన్స్టక్టర్, ఇద్దరు పీఆర్ఓ పోస్టులను భర్తీ చేయడానికి నేటి నుండి ఈనెల 10 వతేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు గురుకుల విద్యాలయాల సంస్థ ప్రకటించింది. ఐ.టి. ఇన్స్టక్టర్లకు ఎంటెక్, బీటెక్, ఎంసీఏ లలో కంప్యూటర్స్ పూర్తి చేసిన వారు, పీఆర్ఓ పోస్టులకు జర్నలిజంలో డిగ్రీ పూర్తి చేసి కనీసం పది సంవత్సరాల అనుభవం ఉన్నవారు దరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టులకు ఆసక్తి చూపే అభ్యర్థులు ఈనెల 10 వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా మాసబ్ ట్యాంక్ లోని దేశోద్దారక భవన్ తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రధాన కార్యాలయంలో దరకాస్తుఫారాలను పొంది అప్లై చేయాలని, మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సంస్థ నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.




## దాచేపల్లి వద్ద పట్టాలు తప్పిన గూడ్స్

**పల్నాడు,జనవరి7తెలుగు వెలుగు:**

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనివాసపురం వద్ద మంగళవారం ఉదయం గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దీంతో గుంటూరు- హైదరాబాద్ మధ్య నడవాల్సిన రైళ్ళ ను అధికారులు విజయవాడ మీదుగా దారి మళ్లించారు. విష్ణుపురం రాశి సిమెంట్ ఫ్యాక్టరీకి లోడింగ్ కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. రైల్వే పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు.




## సుప్రీంకోర్టును ఆశ్రయించిన రేవంత్ సర్కార్

**హైదరాబాద్,జనవరి 7 తెలుగు వెలుగు:**

ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మంగళవారం కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని పిటిషన్‌లో కోరింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన రేవంత్ సర్కార్.. కేటీఆర్ కంటే ముందుగానే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.



## కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు

### 16న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 7 తెలుగు వెలుగు:**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈడీ ఎదుట కేటీఆర్ మంగళవారంహాజరు కావాల్సి ఉంది. అయితే, ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు. అయితే ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది కోర్టు. ఈ క్రమంలో ఈడీ తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసి 16న విచారణకు రావాలని కేటీఆర్‌ను ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందీనగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.



# విశ్వవేదికపై తెలంగాణ క్రీడారంగం

## స్పోర్ట్స్ వర్సిటీతో అభివృద్ధికి యత్నం

## ప్రపంచ దేశాల్లో నైపుణ్యాల పరిశీలన

## సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేయనున్న రేవంత్

**హైదరాబాద్,జనవరి7 తెలుగు వెలుగు:**

తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో కీలకమైన అడుగులు వేయబోతోంది. క్రీడా వర్సిటీ కోసం చేస్తున్న యత్నాలు ఫలిస్తే తెలంగాన క్రీడారంగంలో దూసుకుపోవడం ఖాయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, దేశంలోని అత్యంత ఆధునిక స్థాయిలో లక్ష మంది కూర్చునే సామర్థ్యం కలిగిన భారీ స్టేడియాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఫ్యూచర్‌సిటీలో లేదా మరో ప్రాంతంలో 100 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ స్టేడియంలో అత్యాధునిక సాంకేతికతతో క్రికెట్, ఫుట్‌బాల్ వంటి వివిధ క్రీడలకు అనువైన మైదానాలను రూపొందిస్తారు. రాష్ట్రంలోని క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ, మౌలిక సదుపాయాలు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా మార్చాలన్నది సీఎం రేవంత్ రెడ్డి దృష్టిగా ఉంది. దీనికి సంబంధించిన ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. ప్రస్తుతం గుజరాత్‌లోని మోతేరా స్టేడియం దేశంలోనే అతిపెద్దది, 1.32 లక్షల మంది సామర్థ్యంతో ఉంది. తెలంగాణలో నిర్మించబోయే ఈ కొత్త స్టేడియం గుజరాత్ స్థాయికి తగ్గదిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మైదానం అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్లు, ఐపీఎల్ మ్యాచ్‌లకు కేంద్రంగా మారుతుందని అంచనా.క్రీడాభివృద్ధిపై మరింత అవగాహన పొందేందుకు సీఎం రేవంత్



రెడ్డి ఈ నెల 15, 16 తేదీల్లో ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతున్నారు. అక్కడి క్రీడా మైదానాలు, శిక్షణా విధానాలు, ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. తెలంగాణలో ఇప్పటికే 760 ఎకరాల్లో స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేశారు. దీనికి తోడు ఇప్పుడు ఈ భారీ ప్రాజెక్ట్ రాష్ట్ర క్రీడారంగానికి దిశానిర్దేశర చేయనుంది. క్రీడలకు సంబంధించిన ప్రణాళికలు, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ, సమగ్ర విధానం అమలులోకి తెచ్చే యోచనలో ఉంది. 20-24 తేదీల్లో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులపై కూడా చర్చించనున్నారు. తెలంగాణ క్రీడా రంగానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ అయిన ఈ స్టేడియం, రాష్ట్రాన్ని క్రీడా భవిష్యత్తు కేంద్రంగా మార్చేందుకు సహాయపడుతుదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం

## భూకంప తీవ్రతతో 36మంది మృత్యువాత

**న్యూఢిల్లీ,జనవరి7తెలుగు వెలుగు:**

నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం వచ్చింది. భూకంప తీవ్రతతో 36మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారం. మంగళవారం ఉదయం ఇక్కడ భూకంపం సంభవించడంతో రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.1గా రికార్డు అయింది. కొన్ని క్షణాల పాటు ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. ఈ విపత్తుతో ఇప్పటి వరకు సుమారు 36 మంది చనిపోయిగా.. మరో 38 మంది త్రీవంగా గాయపడినట్లు చైనా అధికారిక మీడియా తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందని చెప్పుకొచ్చింది. కాగా, నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో ఉదయం 6.35 గంటలకు ఈ భూకంపం ఏర్పడింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. దీని తీవ్రతతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూ సహా పలు జిల్లాల్లో భూ ప్రకంపనలు నెలకొన్నాయి. ఈ ప్రకంపనల ధాటికి ప్రజలు భయంతో బయటకు పరుగులు పెడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక, ఈ భూ ప్రకంపనలతో భారత్‌లోని ఉత్తరాది రాష్ట్రాలపై కూడా స్వల్పంగా కనిపించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, పశ్చిమ బెంగాల్, బిహార్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్లు తెలుస్తుంది. అటు చైనా, భూటాన్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ భూ ప్రకంపనలు సంభవించినట్లు టాక్. డ్రాగన్ కంట్రీలో భూకంప తీవ్రత 6.8గా నమోదు అయింది. కాగా, నేపాల్‌లో తరచూ భారీ భూకంపాలు వస్తుంటాయి. 2015 ఏప్రిల్‌లో ఇక్కడ 7.8 తీవ్రతతో భూకంపం సంభవించడంతో దాదాపు 9వేల మంది మరణించారు.



# కొరకరాని కొయ్యగా బైడెన్ నిర్ణయాలు

## సహజవాయు డ్రిల్లింగ్‌పై ఆంక్షలపై అభ్యంతరం

## అధికారంలోకి రాగానే సమీక్షిస్తానన్న ట్రంప్

**వాషింగ్టన్,జనవరి7 తెలుగు వెలుగు:**

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్షుడిగా తన చివరి సమయంలో తీసుకున్న అధికారిక నిర్ణయాలు, చర్యలతో పరిపాలనను, అధికార బదిలీని కష్టతరం చేశారని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. తాను అధికారం స్వీకరించడానికి ముందే ఎన్ని కష్టతరమైన మార్పులు సాధ్యమో అన్నీ చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయవ్యవస్థలో ఇలా జరగడం మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు. ఖరీదైన, అర్థంలేని పరిపాలనా ఉత్తర్వులు ఇచ్చి గ్రీన్ న్యూ స్కామ్, ఇతర రకాలుగా డబ్బును వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఉత్తర్వుల విషయంలో అమెరికా ప్రజలు భయపడాల్సిన పనిలేదని, తాను అధికారం చేపట్టగానే వాటిని తొలగిస్తానన్నారు. తన పరిపాలనలో అమెరికాను మరింత శక్తివంతమైన దేశంగా నిలబెడతానన్నారు. ఇప్పటికే తాము రూపొందించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ ద్వారా ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాగా అమెరికా తీర ప్రాంతంలో చమురు, సహజవాయువు కోసం చేసే డ్రిల్లింగ్‌ను బైడెన్ నిషేధించారు. కాలిఫోర్నియా, ఒరెగాన్, తూర్పుగల్ఫ్ ఆఫ్ మెక్సికో మొదలైన ప్రదేశాల్లో 625 మిలియన్ ఎకరాల తీర ప్రాంతంలో ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్‌లు చేపట్టకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. దేశీయ ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తామని వాగ్దానం చేసిన ట్రంప్ ప్రమాణస్వీకారం చేయడానికి కొద్ది రోజుల ముందు బైడెన్ ఈ చర్యలు తీసుకోవడం గమనార్హం. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికను అమెరికా కాంగ్రెస్ సోమవారం లాంఛనంగా ధ్రువీకరించింది. గొప్ప ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్ని కాంగ్రెస్ ధ్రువీకరించడం చరిత్రలో పెద్ద పరిణామమని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్‌పై పోటీచేసి ఓడిపోయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆయన విజయాన్ని ధ్రువీకరించే లాంఛనప్రాయ క్రతువుకు అధ్యక్షత వహించారు. అధికార బదలాయింపు శాంతియుతంగా జరిగేలా చూడడం తన పవిత్ర కర్తవ్యమని ఆమె ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ఎంతటి సున్నితమైనదో చూస్తున్నామని, అధికార మార్పిడి సాఫీగా పూర్తయ్యేందుకు అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు.అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వీలైనన్ని ఇబ్బందులు సృష్టించే పనిలోపడ్డారు ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్. తాజాగా ట్రంప్ లక్ష్యమైన గ్యాస్, చమురు డ్రిల్లింగ్



పనులు ముందుకువెళ్లకుండా ఆయన ఏకంగా 75 ఏళ్ల నాటి ఓ చట్టాన్ని తెర పైకి తీసుకొచ్చారు. అమెరికా సముద్ర జలాల్లో దాదాపు 62 కోట్ల ఎకరాల ప్రదేశాన్ని ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి కాపాడేందుకు దీనిని వాడనున్నారు. ఈ విషయాన్ని సోమవారం శ్వేతసౌధం ప్రకటించింది. శిలాజ ఇంధన ఉత్పత్తిని పెంచాలన్న ట్రంప్ ప్లాన్ అమలును ఇది మరింత జఠిలం చేయనుంది. 1953 ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్ ల్యాండ్ యాక్ట్ ఇందుకోసం బైడెన్ వాడుతున్నారు. దీని ప్రకారం చమురు, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్‌ను పూర్తిగా మినహాయించే అధికారం అధ్యక్షుడికి లభిస్తుంది. తూర్పు, పశ్చిమతీరాలు, తూర్పు గల్ఫ్ మెక్సికో, అలాస్కాలోని ఉత్తర బేరింగ్ సముద్రం వంటివి వీటి కిందకు వస్తాయి. అంతేకాదు.. అసలు ఈ చట్టం తర్వాత వచ్చే అధ్యక్షుడికి దానిని అడ్డుకొనే శక్తిని ఇవ్వదు. దీనిని ఆపాలంటే ట్రంప్ మళ్లీ కాంగ్రెస్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. 'తాజాగా వారు అనుకొన్నచోట్ల డ్రిల్లింగ్ చేస్తే.. కోలుకోలేనంత నష్టం వాటిల్లుతుంది. వాస్తవానికి అమెరికా ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి అది అనవసరం. రిస్క్ చేయాల్సినంత విలువైందేమీ కాదు. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాలను వాతావరణ మార్పులు ప్రభావితం చేస్తున్నాయి. మనం క్లీన్ ఎనర్జీ ఆర్థికవ్యవస్థ దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ తీరాలను మన పిల్లలు, మనవళ్ల కోసం సంరక్షించి తీరాల్సిందే. కాలిఫోర్నియా నుంచి ఎ÷-లోరిడా వరకు రిపబ్లికన్లు, డెమోక్రట్ గవర్నర్లు, కాంగ్రెస్ సభ్యులు, తీరప్రాంత ప్రజలు ఏకతాటిపైకి వచ్చి చమురు, సహజవాయు డ్రిల్లింగ్ నుంచి తీరాలను రక్షించడానికి ఏకతాటి పైకి రావాలి' అని జోబైడెన్ పిలుపునిచ్చారు. దీనిపై ట్రంప్ కార్యవర్గంలోని ప్రెస్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించనున్న కరోలైన్ లెవిట్టి స్పందిస్తూ.. దీనిని అమెరికా ప్రజలపై అవమానకర ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. చమురు వెలికితీతలో బైడెన్ విఫలమయ్యారని అభివర్ణించారు.

# మరోసారి గురుకులంలో ఫుడ్ పాయిజన్

## 23 మంది విద్యార్థుల అస్వస్థత

**హైదరాబాద్,జనవరి 7 తెలుగు వెలుగు:**

రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ పరంపర కొనసాగుతూనే ఉంది. సీఎం, మంత్రులు గురుకులాల బాట పట్టినా విద్యార్థుల హాస్టల్స్‌లో ఎలాంటి మార్పులు రావడం లేదు. రోజు రోజుకు విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతూ పిట్టల్లా రాలిపోతున్నారు. తాజాగా కరీంనగర్ పట్టణం శర్మ నగర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. రాత్రి 12గంటలకు విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో 19 మందిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, రాష్ట్రంలోని గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మెస్‌చార్జీలు పెంచి, నాణ్యమైన భోజనం పెడుతున్నాక కూడా విద్యార్థులు ఎందుకు దవాఖానల పాలవుతున్నారో ప్రభుత్వం చెప్పాలని నిలదీస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఓ వెలుగు వెలిగిన గురుకులాలు కాంగ్రెస్ పాలనలో మృత్యు కుహారాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై అక్రమంగా కేసు

## రేవంత్‌రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు : కిశోర్‌గౌడ్

**హైదరాబాద్,జనవరి 7 తెలుగు వెలుగు:**

కేవలం రాజకీయ కక్షతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తప్పుడు కేసులు పెడుతున్నదని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె.కిశోర్ గౌడ్ ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక పోవడంతో వారి ఆగ్రహం నుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలతో అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చూస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కిశోర్ గౌడ్ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దుర్మార్గాలను ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని, ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేంతవరకూ కేటీఆర్ నాయకత్వంలో నిరంతర పోరాటం చేస్తామన్నారు. ఎన్ని కేసులు పెట్టుకున్నా ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. కాగా, ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఉపసంహరిం చుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేపట్టారు.



# క్షీణించిన ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం

## ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం

**పట్నా,జనవరి7తెలుగు వెలుగు:**

ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం క్షీణించడంతో ఆయనను ఆస్పత్రికి తరలించారు. బీపీఎస్‌సీ వ్యవహారంలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను సోమవారం పోలీసులు భగ్నం చేసి.. అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం ఆయన షరతులు లేని బెయిల్‌పై విడుదలయ్యారు. కాగా నాలుగు రోజుల పాటు నిరాహార దీక్ష చేయడంతో ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం క్షీణించిందని.. ఆయనను పట్నాలోని ఆస్పత్రికి తరలించామని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రశాంత్ కిశోర్ జనవరి 2న గాంధీ మైదానంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. గత రెండు వారాలుగా బీపీఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేపడుతున్నా, ప్రభుత్వంలో ఎలాంటి కదలిక రావట్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసి.. మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రశాంత్ కిశోర్ చట్టవిరుద్ధంగా నిరసన చేపట్టారని ఆరోపిస్తూ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి.. కోర్టు ముందు హాజరుపరిచారు. మళ్లీ ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని హెచ్చరిస్తూ న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతో ప్రశాంత్ దాన్ని తిరస్కరించారు. దీంతో ఆయన్ను బ్యూరో సెంట్రల్ జైలుకు తరలించారు. అనంతరం కోర్టు షరతులు లేని బెయిల్ మంజూరుచేయడంతో సోమవారం రాత్రి జైలు నుంచి విడుదలయ్యారు. పోలీసులు దీక్షను భగ్నం చేసిన అనంతరం తనను ఎక్కడికి తీసుకువెళ్తున్నారనే విషయం తెలియజేయలేదని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు పోలీసు వాహనంలోనే కూర్చోబెట్టి వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లారన్నారు. సరైన పత్రాలు లేకుండానే తనను కోర్టు నుంచి పోలీసులు తీసుకెళ్లారని పేర్కొన్నారు. తనను జైలుకు కూడా తీసుకెళ్లలేదని పేర్కొనడం గమనార్హం.



# ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు : పువ్వాడ అజయ్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 7 తెలుగు వెలుగు:**

ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కేటీఆర్‌ను అందులో ఇరికించేందుకు ప్రయత్నిస్తుందని పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజంగా కేటీఆర్ తప్పు చేసి ఉంటే ఎలాంటి శిక్షను భరించేందుకైనా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి న్యాయపరంగా పోరాడుదామని కేటీఆర్ చెప్పారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమించాలని కేటీఆర్ సూచించారు. కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. కాగా,ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చిందన్నారు. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చిందని పేర్కొన్నారు. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారన్నారు. సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారని తెలిపారు.



# ఆ నోటీసులు అవాస్తవం

## ప్రకటన విడుదల చేసిన చంద్రముఖి నిర్మాణ సంస్థ



లేడీ సూపర్ స్టార్ నయనతారకు చెందిన డాక్యుమెంటరీ వివాదంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. చంద్రముఖి నిర్మాతలు నయన్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారంటూ నిన్నటి నుంచి తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'చంద్రముఖి' చిత్రంలోని కొన్ని సన్నివేశాలను వాడుకున్నందుకు నయన్ సహా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌కు రూ.5 కోట్లు చెల్లించాలంటూ లీగల్ నోటీసులు జారీ చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ వార్తలపై 'చంద్రముఖి' సినీ నిర్మాణ సంస్థ శివాజీ ప్రొడక్షన్స్ తాజాగా స్పందించింది. నయన్‌కు తాము ఎలాంటి నోటీసులూ ఇవ్వలేదని సదరు నిర్మాణ సంస్థ క్లారిటీ ఇచ్చింది. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సినిమాలోని సన్నివేశాలను తమ పర్మిషన్ తీసుకొనే వినియోగించుకున్నారని స్పష్టం చేసింది. మొత్తం 17 సెకన్ల సన్నివేశాలను రౌడీ పిక్చర్స్ సంస్థ వాడుకోవచ్చని, దీనిపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ మేరకు గతేడాది నవంబర్‌లో జారీ చేసిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను మీడియాకు విడుదల చేసింది. ఈ ఎన్‌వోసీని మనోబాల విజయబాలన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.



# 'స్క్విడ్ గేమ్'లో స్టార్ హీరోలు

## వీడియో వైరల్

ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'స్క్విడ్ గేమ్'. ఈ కొరియన్ వెబ్‌సిరీస్ ఇప్పటికే రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హ్వాంగ్ డాగ్ హ్యూక్ దర్శకత్వంలో వచ్చిన ఈ సిరీస్‌లో డబ్బు కోసం సగటు మనిషి ఆడే నెత్తుటి ఆటను ఆసక్తికరంగా చూపించారు. ఆటలు ఆడేందుకు వచ్చిన 456 మందిని ఒక దీవికి తీసుకువెళ్లి అక్కడ చిన్నపిల్లలు ఆడుకునే రెడ్‌లైట్, గ్రీన్‌లైట్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహిస్తారు. అక్కడ వారంతా ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు అనే కథాంశం ఆధారంగా వచ్చిన ఈ సిరీస్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అయితే, ఈ 'స్క్విడ్ గేమ్'లో ఇండియన్ సినీ స్టార్స్ పాల్గొంటే ఎలా ఉంటుంది..? ఈ ఆలోచనతోనే ఓ నెటిజన్ ఏఐ సాయంతో వీడియోను రూపొందించారు. స్టార్ నటులు జూనియర్ ఎన్టీఆర్, దళపతి విజయ్, రజినీకాంత్, కమల్‌హాసన్, చిరంజీవి, మోహన్‌లాల్, నాగార్జున, నాగచైతన్య, సూర్య, మహేశ్‌బాబు, ధనుష్, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్, ప్రభాస్, పవన్ కల్యాణ్, అజిత్, యష్, రామ్ చరణ్, దుల్కర్ సల్మాన్, రానా, హృతిక్ రోషన్ తదితరులు 'స్క్విడ్ గేమ్' సిరీస్‌లోని ఆటగాళ్ల దుస్తుల్లో కనిపించారు. 'స్క్విడ్ గేమ్ ఇండియా' పేరుతో విడుదల చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# థాయ్‌లాండ్‌కు పయనమైన రజనీకాంత్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. కాగా మంగళవారం తలైవా థాయ్‌లాండ్‌కు పయనమయ్యాడు. ఈ సందర్భంగా చెన్నై ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు తలైవా. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని చెప్పాడు. అంతేకాదు నెక్ట్స్ షెడ్యూల్ జనవరి 13న మొదలు కానుందని.. ఈ షెడ్యూల్ జనవరి 28 వరకు కొనసాగుతుందన్నాడు. ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ షూట్ షెడ్యూల్‌లో భాగంగా సంబార్ లేక్ ప్రాంతంలోఅమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా మోనికా జాన్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించినట్టు వార్తలు వచ్చాయని తెలిసిందే. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# ఈఫిల్ టవర్ ముందు అడివిశేష్

టాలీవుడ్ యాక్టర్ అడివిశేష్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోతుంది టైటిల్ రోల్ పోషించిన గూఢచారి. ఈ ఫ్రాంఛైజీలో జీ2 కూడా వస్తుందని తెలిసిందే. మేజర్ చిత్రానికి ఎడిటర్‌గా పనిచేసిన వినయ్ కుమార్ సిరిగినీడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా గన్స్ యాక్షన్ మూడ్‌లోకి దిగితే.. అంటూ ఇప్పటికే సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. తాజాగా ఈ చిత్ర టీంలోకి బేబిజాన్ నటి వామికా గబ్బి వచ్చేసింది. మిషన్‌లో భాగంగా సూట్‌లో ఉన్న అడివిశేష్, వామికా ఈఫిల్ టవర్ ముందు కనిపిస్తుండటం తాజా లుక్‌లో చూడొచ్చు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన జీ2 ఫస్ట్ లుక్ పోస్టర్‌తోపాటు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతోంది. అడివి శేష్‌ను సీక్వెల్‌లో స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో చూపిపించబోతున్నట్టు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియోతో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు. జీ2 తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ విడుదల కానుంది.



# గేమ్ ఛేంజర్ నుంచి మరో సాంగ్ రిలీజ్

మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ గేమ్ ఛేంజర్ మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా వస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. దిగ్గజ దర్శకుడు శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. అయితే తాజాగా ఈ మూవీ నుంచి మెలోడి సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. "అలికి పూసిన అరుగు మీద కలికి సుందరినై కూసుంటే పలకరించవేంది ఓ దొర. చిలక ముక్కు చిన్ని నా దొరా". అంటూ ఈ మెలోడి ఉండగా.. రామ్ చరణ్ అంజలిపై ఈ పాటను చిత్రీకరించినట్లు తెలుస్తుంది. ఈ పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. థమన్, ఎస్ రోషిని జేకేవీ కలిసి పాడారు. థమన్ సంగీతం అందించాడు. ఇప్పటికే జరగండి.. జరగండి, ధోప్, రా మచ్చా సాంగ్‌లతో దూసుకుపోతున్న ఈ చిత్రంకి మెలోడి




# 'పుష్ప 2 రీలోడెడ్'..

## 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్ యాడ్ చేస్తున్న మేకర్స్!

అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్' . సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే.ఇప్పటికే బాహుబలి 2 రికార్డుతో పాటు బాలీవుడ్ అత్యధిక కలెక్షన్ల రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ క్రమంలోనే పుష్ప 2 మేకర్స్ సినిమా లవర్స్‌కు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో విడుదలకు ముందు డిలీట్ చేసిన 20 నిమిషాలను యాడ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. జనవరి 11 నుంచి యాడ్ చేసిన 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్ జత చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.ఈ డిలీటెడ్ సీన్స్‌లో పుష్ప ఎంట్రీ సీన్‌లో వచ్చిన ఫైట్‌లో వాటర్‌లో పడడంతో కట్ అయిన సీన్‌ను యాడ్ చేస్తుండగా.. దీనితో పాటు కన్నడ నటుడు తారక్ పొన్నప్పతో వచ్చే యాక్షన్ సీన్‌ని కూడా జత చేయబోతున్నట్లు తెలుస్తుంది.




Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690